జీడబ్ల్యుఎంసీ సిబ్బందిపై కేసు నమోదు

నవతెలంగాణ-వరంగల్

ఉస్మాన్ ,శ్రవణ్,గణేష్ ల పై కేసు నమోదు చేశామని మట్టేవాడ పోలీస్ స్టేషన్ సిఐ గోపి ఒక ప్రకటనలో తెలిపారు. జీడబ్ల్యుఎంసీ పరిధిలోని ఆటోనగర్ కమ్యూనిటీ హాల్ ఆవరణలో ప్రైవేట్ యాడ్స్ గురించి వాడే కొన్ని ఐరన్ పైపులు ఉన్నాయి. వాటిని ఎవరు తీసుకు వెళ్లకపోవడంతో వాటిని అమ్ముకుని సొమ్ము చేసుకునే ఉద్దేశంతో 23వ డివిజన్‌లో జీడబ్ల్యూఎంసి జవాన్‌గా పనిచేస్తున్న ఉస్మాన్, ట్రాక్టర్ డ్రైవర్ గణేష్, మరొక జవాన్ శ్రావణ్ కలిసి తీసుకొని వెళ్లి వాటిని పోతనరోడ్‌లో గల ఇనుప సామాను దుకాణంలో ఐదు పైపులు రూ.4200లకు విక్రయించే క్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ ఎల్లస్వామికి సమాచారం రాగా, విచారణ చేసి పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి, పైపులను రికవరీ చేసి, వారిని అరెస్టు చేసామని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఎమ్మెల్సీ పోరులో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-ఖానాపురం



బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని ఎమ్మెల్సీ పోరు లో నిలిపి ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మండలంలో గ్రాడ్యుయేట్ ఎన్నికల ఇంచార్జ్ రవీందర్‌రెడ్డి, మండల గ్రాడ్యుయేట్ ఇన్చార్జి ఎస్కే మస్తాన్, వేల్పుల లింగయ్య ఆధ్వర్యంలో స్థానిక పార్టీ నాయకులతో కలిసి గురువారం మండలంలో పార్టీ ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. అనంతరంర వారు విలేకరులతో మాట్లాడుతూ నిరుద్యోగులను, తెలంగాణ రైతులను నిండా ముంచిన కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓడించి బుద్ధి చెప్పాలని పట్టభద్రులకు, ఉపాధ్యాయ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. మండలంలో ఉన్న గ్రాడ్యుయేట్ ఓటర్లు ఆలోచించి ఉన్నత విద్యావంతుడు ఏనుగుల రాకేశ్ రెడ్డికి మద్దతు తెలిపి శాసనమండలిలో ప్రశ్నించే గొంతుకగా నిలపాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఓడిసిఎంఎస్ రామస్వామినాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, ఎంపీటీసీ షేక్ సుభాన్ బి మౌలానా, మాజీ సర్పంచ్ కాసా ప్రవీణ్ కుమార్, నాగరాజు, బండారపు శ్రీనుపతోపాటు తదితర గ్రాడ్యుయేట్ ఓటర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ

వరంగల్

1

శుక్రవారం | మే 24, 2024 | www.navatelangana.com

నిబంధనల మేరకు కౌంటింగ్‌కు ఏర్పాట్లు : కలెక్టర్



నవతెలంగాణ-వరంగల్

ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్‌కు ఏర్పాట్లు చేయాలని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. జూన్ 4న పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు జరుపనున్న దృష్ట్యా గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల ఏఆర్ఓలతో కలెక్టర్ సమావేశమై ఎన్నికల సంఘం నిబంధనల ఖచ్చితంగా పాటిస్తూ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని కౌంటింగ్ సెంటర్ల వద్ద మూడంచెల భద్రత వ్యవస్థ అమలు, కౌంటింగ్ ఏర్పాట్లు, కౌంటింగ్ ప్రక్రియ, కౌంటింగ్‌కు సంబంధించిన సమాచారం పోటీలో ఉన్న అభ్యర్థులకు తెలియపరచడం, తదితర అంశాలపై కూలం కషంగా వివరించారు. కౌంటింగ్ సిబ్బందికి సంబంధిత జిల్లాలలోని జిల్లా రిటర్నింగ్ అధికారుల ద్వారా మొదటి దశ రాండమైజేషన్, రిటర్నింగ్ అధికారి సమక్షంలో రెండవ విడత ర్యాండమైజేషన్, రెండవ ర్యాండమైజేషన్ పూర్తికాగానే సంబంధిత ఏఆర్ఓలు వారి కౌంటింగ్ సిబ్బంది గుర్తింపు కార్డులు రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుండి తీసుకోవాలన్నారు. కౌంటింగ్‌రోజున సాధారణ పరిశీలకుల సమక్షంలో కౌంటింగ్ సిబ్బంది మూడవ ర్యాండమైజేషన్ చేయడం జరుగుతుందన్నారు. గుర్తింపుకార్డు కలిగి ఉన్నవారిని మాత్రమే అనుమతించడం జరుగుతుందన్నారు. ఆయా సహాయ రిటర్నింగ్ అధికారులు కౌంటింగ్‌హాల్లో అవసరమైన బ్యారికేడింగ్, టేబుల్లు కంప్యూటర్లు స్టేషనరీ తదితర మెటీరియల్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. కౌంటింగ్ సాధారణ పరిశీలకులు, రిటర్నింగ్ అధికారి సమక్షంలో ఎన్నికల స్ట్రాంగ్ రూమ్ తెరచి ముందుగా ఈటిపిబిఎస్, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు తరువాత ఈవీఎంల ఓట్ల లెక్కింపు చేయాలన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, సంధ్యారాణి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు అశ్విని తానాజీవాకడే, రోహిత్‌సింగ్, వెంకన్న, నారాయణ, మంగీలాల్, డిఆర్ఓ శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీకాంత్, పర్యవేక్షకులు విశ్వనారాయణ, రమేష్, తహశీల్దార్‌లు మహమ్మద్ ఇక్బాల్, విజయసాగర్ తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ ఛీఫ్ రేసులో మంత్రి సీతక్క..?

- వచ్చే నెలలోనే నియామకం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



టిపిసిసి ఛీఫ్ పదవికి ఉమ్మడి వరంగల్‌కు చెందిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పేరును పరిశీలిస్తున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. ప్రస్తుతం టిపిసిసి అధ్యక్షుడిగా సీఎం రేవంత్‌రెడ్డినే వ్యవహరిస్తున్నారు. జూన్ మాసంతో ఆయన పదవీ కాలం ముగియనుంది. ఈ క్రమంలో సీఎం రేవంతరెడ్డికి అత్యంత సన్నిహితులుగా వున్న వారికే టిపిసిసి ఛీఫ్ పదవి దక్కే అవకాశమున్నట్లు తెలుస్తుంది. ఈ పదవి కోసం పలువురు నేతలు పోటీపడుతున్నా అనూహ్యంగా సీతక్క పేరు పరిశీలనలోకి రావడం గమనార్హం. డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్, మధుయాష్కీ గౌడ్, అద్దంకి దయాకర్, సంపత్‌కుమార్‌ల పేర్లు ప్రచారంలో వున్నాయి. సీతక్కను టిపిసిసి ఛీఫ్‌గా నియమిస్తే ఆమె సేవలను జాతీయస్థాయిలో వినియోగించుకునే అవకాశముంది. బిజెపి తాజాగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేరును వినియోగించుకున్న విషయం విదితమే. ఇదే తరహాలో కాంగ్రెస్ పెద్దలు కూడా యోచిస్తున్నట్లు సమాచారం. సీఎం రేవంత్‌రెడ్డికే కాకుండా మంత్రి సీతక్క, రాహుల్‌గాంధీకి అత్యంత నమ్మకస్తురాలు కావడంతో ఆమె పేరు తెరపైకి వచ్చింది. అదే జరిగితే ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి టిపిసిసి ఛీఫ్‌గా ఎన్నికైన తొలి నేతగా రికార్డు సృష్టించనుంది.

టిపిసిసి ఛీఫ్ రేసులో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మంత్రి ధనసరి అనసూయ సీతక్క పేరు తెరపైకి రావడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ములుగు (ఎస్టీ) నియోజకవర్గం నుండి శాసనసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న ధనసరి అనసూయ సీతక్క ఇటీవలి ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించారు. ప్రస్తుతం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేస్తున్నారు.

కరోనా సంక్షోభ సమయంలో ములుగు నియోజ కవర్గంలో అటవీ గ్రామాల్లో కాలి నడకన, బైక్‌పై, ట్రాక్టర్లపై ప్రయాణించి ప్రజలకు నిత్యావసర సరుకులు అందించి రాష్ట్రస్థాయిలో సీతక్క మంచి పేరు తెచ్చుకుంది. ఈ క్రమంలో సీతక్కకు రాష్ట్రస్థాయిలో ప్రజలు అభిమానులుగా మారారు. ఈ క్రమంలో టిపిసిసి ఛీఫ్‌గా వ్యవహరిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి పదవీకాలం జూన్ మాసంతో ముగియనుండడంతో కొత్త టిపిసిసి ఛీఫ్ ? అన్న చర్చ జరుగుతుంది.

టీపీసీసీ ఛీఫ్‌గా సీతక్క..?

టిపిసిసి కొత్త ఛీఫ్‌గా మంత్రి ధనసరి అనసూయ సీతక్కను నియమించే అవకాశాలున్నా యని పార్టీవర్గాల్లో చర్చసాగుతుంది. సోనియాగాంధీ, రాహుల్ గాంధీకి అత్యంత నమ్మకస్తురాలిగా సీతక్క వ్యవహరిస్తున్నారు. తాజాగా కేబినెట్ మంత్రిగా ప్రమాణం చేసిన అనంతరం సీతక్క నేరుగా సోనియా, రాహుల్ ఆశీస్సులు తీసుకున్నారు. వారు సీతక్కను ఆప్యాయంగా పలుకరించిన విషయం విదితమే. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డికి అత్యంత నమ్మకస్తురాలు కూడా కావడంతో టిపిసిసి ఛీఫ్ పదవికి సీతక్క పేరునే సీఎం రేవంత్‌రెడ్డి కూడా ప్రతిపాదించే అవకాశముందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

సీనియర్ నేతల యత్నం..

టిపిసిసి ఛీఫ్ పదవికి తీవ్ర పోటీ ఏర్పడింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఈ పదవికి డిమాండ్ పెరిగింది. డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్కతోపాటు ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్, అద్దంకి దయాకర్, సంపత్‌కుమార్, మధుయాష్కీ తదితరుల పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. ఎస్సీ సామాజికవర్గంలో కాంగ్రెస్ పార్టీలో మాదిగలకు ప్రాధాన్యతనివ్వడం లేదన్న చర్చ రాష్ట్రస్థాయిలో జరుగుతుంది. ఈ క్రమంలో మాదిగ సామాజిక వర్గంలో వున్న అసంతృప్తిని చల్లార్చాల్సిన బాధ్యత పార్టీ హైకమాండ్ మీదుంది. అయితే అది టిపిసిసి ఛీఫ్ పదవి విషయంలో పాటిస్తారా ? ఇంకా మరో విధంగా చేస్తారా ? అన్నది తేలాల్సి వుంది. సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం తనకు అత్యంత విశ్వాసులైన వారికే టిపిసిసి ఛీఫ్ పదవిని ఇప్పించడానికి కృతనిశ్చయంతో వున్నట్లు పార్టీ సీనియర్లు చెబుతున్నారు. ఏదేమైనా వచ్చే నెలలో టిపిసిసి ఛీఫ్‌గా కొత్త నేత ఎన్నికయ్యే అవకాశముందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

పరమేశ్వర్ సీడ్స్ యాజమానిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-వరంగల్

నర్సంపేట లోని పరమేశ్వర సీడ్స్ తదితర షాపు లలో బ్లాక్ చేసి అధిక ధరలకు పత్తి విత్తనాలను అమ్ముతున్నందున వారిపై చర్యలు తీసుకోవాలని, అలాగే రైతాంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో వరంగల్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు కూలి సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని నర్సంపేట పట్టణంలో గల పరమేశ్వర సీడ్స్ యజమాని పత్తి విత్తనాలను బ్లాక్ చేసి కత్రిమ కొరతను సష్టించి బీటీ 2, యూఎస్ 7067 గల పత్తి గింజలకు ఎంఆర్‌పీ రేటు రూ.864 ఉండగా ప్యాకెట్‌ను రూ. 1300 లకు అలాగే నాద్ కంపెనీ సాకేత్ రూ.2500ల నుండి రూ.3200ల వరకు ఒక ప్యాకెట్ చొప్పున బ్లాక్ లో పత్తి గింజలను అమ్మడం జరుగుతున్నది. కావున వెంటనే బ్లాక్ లో అమ్ముతున్న పరమేశ్వర సీడ్స్ యజమానిపై చట్ట పరమైన తీసుకో చర్యలు తీసుకోవాలని, ప్రతీయేటా వరంగల్ జిల్లాలో నకిలీ విత్తనాల వలన రైతులు నష్టపోవడం జరుగుచున్నది. వ్యవసాయ సీజన్ ప్రారంభంలోనే వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీలు చేసి నకిలీ విత్తనాలు అరికట్టి రైతాంగాన్ని రక్షించాలని కోరారు. గత కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలతో ధాన్యం తడిసిపోయిందని ఈ ధాన్యాన్ని మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలి ఐకెపి సెంటర్లలో రైస్‌మిల్ యజమానులు, ప్రైవేట్ వ్యక్తులు రైతుల నుండి ధాన్యం కొనుగోలు సందర్భంలో తేమ పేరుతో క్వింటాల్‌కు 5 కిలోల వరకు తరుగుతీస్తూ రైతులను నిలువను ముంచుతున్నారు. ఇలాంటి రైస్ మిల్లర్ల దోపిడీని అరికట్టాలి.

రైతులకు ప్రభుత్వమే నేరుగా విత్తనాలను, ఎరువులను, పురుగుమందులను ఇన్‌పుట్ సబ్సిడీ ద్వారాఅందించి, రైతాంగాన్ని ఆదు కోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఆర్డిఓ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ బొర్రా ఆనంద్, భూమ అశోక్, ఎలకంటి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

విత్తన డీలర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలి

నవతెలంగాణ-దుగ్గొండి



విత్తన విక్రయాల్లో డీలర్లు నాణ్యతాప్రమాణాలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి దయాకర్ అన్నారు. మండలంలోని గిర్నిబావి, మండల కేంద్రంలో విత్తన, ఎరువుల షాపులను మండల వ్యవసాయ అధికారి దయాకర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వానాకాలం సీజన్ సమీపిస్తున్నందున మండలంలోని అందరు లైసెన్సు కలిగినటువంటి విత్తన డీలర్లు తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని, రైతులకు అన్నివేళలా అందుబాటులో ఉండి, ఎరువులు, విత్తనాల సరఫరా విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎరువులు, విత్తనాలు కృత్రిమ కొరత సృష్టించినా, ఎంఆర్‌పి కంటే ఎక్కువ ధరకు విక్రయించినా, నాసిరకమైన విత్తనాలు అమ్మిన, రైతులకు రసీదు ఇవ్వకున్నా చట్ట ప్రకారం అత్యంత కఠినమైన చర్యలు తీసుకొని వారిపై పిడి చట్టం ,విత్తన చట్టం, నిత్యావసరల సరుకుల చట్టం, క్రిమినల్ కేసులు నమోదు చేసి వారి లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు.


రియల్ ఎస్టేట్ వ్యాపారిపై చర్య తీసుకోవాలి

నవతెలంగాణ-దుగ్గొండి

పంట కాలువను పూడ్చివేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారిపై చర్య తీసుకోవాలని సిపిఎం మండల కమిటీ సభ్యుడు పుచ్చకాయల నరసింహారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాచినపల్లి ఈదుల చెరువు నుండి పంట పొలాలకు నీరందించే కాలువను రియల్ ఎస్టేట్ వ్యాపారి వెంకట సుబ్బయ్య పూడ్చివేసి ప్లాట్లుగా చేసి విక్రయిస్తున్నాడని అధికారులు అతనిపై చర్యతీసుకుని కాలువను పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-ఖానాపురం



పదవతరగతి వరకు కలిసి చదువుకొని తోటి మిత్రులందరితో కలిసి మెలిసి స్నేహభావంగా మెలిగిన రావుల వెంకన్న రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వారి కుటుంబానికి తోటిస్నేహితులు ఆర్థికసహాయం చేసి అండగా నిలిచారు. వెంకన్నతోపాటు 1991-92లో ఖానాపురం మండల కేంద్రంలోని హై స్కూల్లో పదవ తరగతి పూర్తి చేసుకున్న తోటి స్నేహితులు సహాయంగా నిలబడాలని తమవంతు సహాయంగా కుటుంబానికి రూ.1లక్ష అందించి స్నేహబంధాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో విక్కీ గిరిబాబు, ఆలూరు ప్రసాద్‌రెడ్డి, ఐండి వెంకటనారాయణ, లద్దులూరి కోటయ్య, కోరె సుధాకర్, కెవిన్‌చారి, నారగోని రమేష్, మాందారం సాంబయ్య, తాళ్ల బిక్ష పతి, వెంగళ వేణు, ధర్మో జు నరసింహాచారి, మల్యాల మధుకర్‌రావు, బోను యశ్వంత్‌రెడ్డి, ఉడుగుల ఐలయ్య, కోదాటి రవీందర్‌లు పాల్గొన్నారు.

మోసపూరితమైన మెసేజ్‌లను నమ్మవద్దు : కలెక్టర్

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పేరుతో సైబర్ నేరగాళ్ల ఫేస్‌బుక్‌లో నకిలీ ఖాతా సష్టించారు. ఈ ఖాతాను ఉపయోగించుకుని పలువురి నుంచి డబ్బు వసూలు చేసేందుకు సైబర్ నేరగాళ్లయత్నిస్తున్నారు. కలెక్టర్ ప్రావీణ్య మీటింగ్‌లో ఉన్నానని, అర్జెంట్ డబ్బులు కావాలంటూ 94776414080 శ్రీలంక నంబర్ నుంచి ఆ సందేశం పంపిన సబైర్ నేరగాడు డబ్బులు ఫోన్‌పే చేసి, స్క్రీన్‌షాట్ షేర్ చేయాలని కోరాడు. పలువురికి మేసేజ్‌లు పంపించారు. దీన్ని గమనించిన కలెక్టర్ తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన అసలు ఫేస్‌బుక్‌అకౌంట్ ద్వారా అందరిని అప్రమత్తం చేశారు. తన పేరుతో ఎవరూ డబ్బులు అడిగిన ఇవ్వవద్దని కలెక్టర్ సూచించారు.

దామెర చెరువు విధ్వంసం..రామయకుంట ఆక్రమణ..



- రాత్రి వేళల్లో మట్టి దొంగలు
- నామమాత్రపు కేసులు..యంత్రాలు సీజ్‌లు
- ఆగని తవ్వకాలు..అంతా వారి కనుసైగల్లోనే..!
- ఏజన్సీ 1/70 చట్టం అమలుపై మల్లాగుల్లాలు

నవతెలంగాణ-నర్సంపేట

రాజుపేట ఏజన్సీలోచెరువులన్నీ విధ్వంస మవుతున్నాయి. పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న దామెర చెరువును మట్టిదొంగలు విధ్వంసం చేస్తున్నారు. నర్సంపేట-పాకాల ప్రధాన రహదారి పక్కన ఉన్న రామయకుంటను ఆక్రమించేశారు. మొండికుంటను క్వారీగా మార్చేసి మొత్తంగా ధ్వంసం చేశారు.. 1/70 ఏజన్సీచట్టం పరిధిలోని ఈ చెరువుకుంటల్లో అక్రమ మట్టి తవ్వకాలు చేపట్టినా.. ఆక్రమించి ప్లాట్లుచేసి విక్రయిస్తున్నారు. సహజ సంపదను కొందరు రాత్రి పగలు దోచుకుంటూ దందాకు పాల్పడుతున్నా అధికారుల్లో పట్టింపు కొరవడింది.. చెరువు కుంటలను రక్షించాల్సిన సాగు నీటి శాఖ ఇంజనీర్లు, రెవెన్యూ అధికారులు నామమాత్రపు చర్యలతో చేతులు దులుపుకున్నారు.. ఒకరిద్దరిపై కేసులు పెట్టి, జేసీబీ యంత్రాలు సీజ్ చేసినా మట్టి తవ్వకాలు ఆగడం లేదు.

ఇటీవల రాత్రి వేలలో దామెర చెరువులో మట్టి తవ్వకాలు చేసి ఒక్కో టిప్పర్‌కు రూ.3వేలకు పైగా విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ అక్రమ తవ్వకాలతో ఇక ఏజన్సీలోని సహజ సంపదను కాపాడాల్సిన ఐటీడీఏ అధికారులు కన్నెత్తైనా చూడక పోవడం శోచ్యంగా మారింది.

సర్వే నెంబర్ 117లోని 1909 ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం

రాజుపేట ఏజన్సీ గ్రామ పరిధిలోని 117లో 1909 ఎకరాల ప్రభుత్వ, అసైండ్ భూమి ఉంది. దామెర చెరువులో అత్యధిక భాగం ఏజన్సీ పరిధిలోనే ఉంది. దాదాపు 90 ఎకరాలపైగా విస్తీర్ణంలోని ఈ చెరువులో ఐదు నెలలుగా అక్రమంగా మట్టి తవ్వకాలు చేసి విక్రయిస్తున్నారు. నర్సంపేట పట్టణంతో పాటు చుట్టూరా గ్రామాలకు ఇక్కడి నుంచే మొరం విక్రయిస్తున్నారు. పత్రికలో వచ్చిన కథనాలతో అధికారులు స్పందించి ఒకరిద్దరిపై కేసులు నమోదు చేసి జేసీబీ యంత్రాల ను సీజ్ చేశారు. అప్పటినుంచి రాత్రి వేళల్లో మట్టి తవ్వకాలు చేస్తున్నారు. మొరంను ఒక ప్రదేశంలో నిల్వ చేసి పగలు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ అక్రమ తవ్వకాల వల్ల దామెర చెరువు కాస్తా అతి పెద్ద గుంతలతో మొరం క్వారీగా మారింది. పగలు, రాత్రి వేలలో ప్రధాన రహదారిపై నుంచే మొరం తరలి వెళ్తున్నా రెవిన్యూ, పోలీసు అధికారులు వాహనాలను నిలిపివేసి నియంత్రించిన దాఖలు లేవు. ఈ అక్రమ దందాలకు పాల్పడుతున్న వారికి కొందరు పలుకు బడిన శక్తులు వంత పాడడం వల్లనే కొంతకాలంగా యధేశ్చగా ఈ దందా సాగుతుందనే ఆరోపణలు ఉన్నాయి. ఇదిలా ఉంటే పాకాల రోడ్డులోని రామయ కుంటను ఆక్రమించి కొందరు మొరంపోసి చదును చేశారు. ప్లాట్‌లుగా చేసి విక్రయించేందుకు పావులు కదుపుతున్నారు. ఈ చెరువు కుంట విస్తీర్ణం దాదాపు 4ఎకరాలు ఉంటుంది. మెడికల్ కాలేజ్, జిల్లా ఆసుపత్రి సమీపంలో ఉండడంతో పాటు ప్రధాన రహదారి పక్కనే ఉన్న ఈ కుంట ఏరియాలో ఎకరాకు రూ.2కోట్లు ధర పలుకుతుంది. అతి విలువైన కుంట స్థలం ఆక్రమించినా అధికారుల్లో చలనం లేకుండా పోయింది. కొన్నాళ్ల క్రితం ఇదే కుంటను ధ్వంసం చేయగా కొందరిపై కేసులు నమోదైయ్యాయి. అయినా భేఖాతర్ చేస్తూ కొందరు కుంటను ఆక్రమించేశారు. నీటి పారుదల శాఖ ఇంజనీరు అధికారులు ఈ కుంటను సందర్శించినా తగిన చర్యలు చేపట్టకపోవడంలో మతలబు ఏమిటాని పలువురు ప్రశ్నిస్తున్నారు.

ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో ఉన్నతాధికారులు స్పందించి ఏజన్సీ పరిధిలోని ఆక్రమణలకు గురైతున్న చెరువు కుంటలను పరిరక్షించడానికి 1/70 చట్టం ప్రకారం పగడ్బంధి చర్యలు తీసుకోవాలని సర్వత్రా కోరుతున్నారు.

పట్టభద్రులను అవమానించిన కేటీఆర్‌కు గుణపాఠం తప్పదు : తీన్మార్ మల్లన్న



నవతెలంగాణ-నర్సంపేట

పట్టభద్రులను పల్లి బఠానీళ్లగాల్లని అవమానించిన కేటీఆర్ పళ్ల ఊడగొడుతారని కాంగ్రెస్ బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న హెచ్చరించారు. గురువారం పట్టణంలోని పద్మశాలీ గార్డెన్స్‌లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పట్టభద్రుల సమావేశంలో తీన్మార్ మల్లన్న మాటాడారు. ఉస్మానియ, కాకతీయవంటి యూనివర్సిటీ విద్యార్థులు ప్రాణాలు ఫణంగాపెట్టి పోరాడితే తెలంగాణ రాష్ట్రం వచ్చిందన్నారు. బిట్స్‌ఫిలానీతో పోల్చుతూ యూనివర్సిటీలలో చదువుకున్న పట్టభద్రులను కేటీఆర్ పల్లి బఠానీలు గాళ్లంటూ అవమానించి తన అహంకారాన్ని నిరూపించాడన్నారు. పట్టభద్రులు పళ్ల ఊడగొట్టి తరమికొడతారన్నారు. నాడు ఉద్యోగాలను భర్తీ చేయని నీ అయ్యకు, నీకు పట్టభద్రులను ఓట్లడిగే హక్కులేదన్నారు. పట్టభద్రులు, ప్రజలు కేసీఆర్ కుటుంబానికి బానిసల్లా కన్పిస్తున్నారాన్నారు. పట్టభద్రుల జీవితాలను నాశనం చేసిన నీ కుటుంబానికి ఇక జైలు జీవితమే దిక్కు అవుతుందన్నారు. భార్యభర్తల టెలిఫోన్ టాపింగ్ చేసిన కేటీఆర్ మూర్ఖుడని ఆరోపించారు. కల్వకుంట్ల కుటుంబం దొంగల ముఠా అని విమర్శించారు. కేటీఆర్‌కు అహంకారం నెత్తికెక్కి మాట్లాడుతున్నాడన్నారు. నాపై 56 కేసులు ఉన్నాయని బ్లాక్ మెయిలర్‌గా చెబుతున్న కేటీఆర్ నీ చెల్లెలు ఎందుకు జైల్‌కు వెళ్లిందో చెప్పాలని ప్రశ్నించారు. సారా దందా చేసి జైల్‌కు వెళ్లిందని సిగ్గుండాలి చెప్పుకోవడానికి ఎద్దేవచేశారు. నీ కుటుంబానికి కాలమే సమాధానం చెబుతుందన్నారు. పట్టభద్రులకు ఉద్యోగాలు ఇవ్వాలని, కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవాలని పోరాడిన తనపై పెట్టిన ఏఒక్క కేసు కోర్టులో నిలబడదన్నారు. ఎన్నికల కోడ్ ముగిసేలోపు కేటీఆర్ పారిపోకపోతే చెంచల్ గూడ జైల్ తప్పదన్నారు. తనను మొదటి ప్రాధన్యత ఓటేసి గెలిపిస్తే కాంగ్రెస్‌లోని మెనిఫెస్టోలో పేర్కొన్న ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత తీసుకుంటానని భరోసానిస్తున్నారు.

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ తీన్మార్ మల్లన్నకు అధిక మెజార్టీనిచ్చి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహబూబాద్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరామ్ నాయక్, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి తక్కెళ్లపెల్లి రవీందర్‌రావు, పీసీసీ సభ్యులు పెండెంరామానంద్, పాలాయి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు వేముల సాంబయ్య, తోకల శ్రీనివాస్ రెడ్డి, ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, చిట్యాల తిరుపతిరెడ్డి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-చెన్నారావుపేట

భార్య కాపురానికి రాదేమోనని మనస్థాపం చెంది ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ముగ్ధంపురంలో చోటు చేసుకుంది. గురువారం ఎస్సై గుడా అరుణ్ కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ముగ్దుంపురం గ్రామానికి చెందిన తోటరాజు (40) అనే వ్యక్తి మద్యానికి బానిసగా మారడంతో భార్య కుమార్తె, కుమారుడితో కలిసి గత పదేళ్లుగా కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.ఈ క్రమంలో రాజు తన భార్య, పిల్లలు తన దగ్గరికి రారేమోనని బుధవారం మధ్యాహ్నం గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా చేసుకు న్నాడు. స్థానికులు వెంటనే వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించారన్నారు.

గడువులోగా అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తిచేయాలి



- బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్

నిర్దేశిత గడువులోగా అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి చేయాలని బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో బల్దియా వ్యాప్తం గా అమ్మ ఆదర్శ పాఠశాల ఇంజనీరింగ్ పనుల పురోగతి పై ఏర్పాటు చేసిన సమావేశం లో కమీషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా హన్మకొండ పరిధి లో ఏఈ ల వారిగా పాఠశాలల్లో పూర్తి చేసిన కొనసాగుతున్న వివిధ పనుల వివరాలను సమీక్షిస్తూ ఇంజనీరింగ్ అధికారులు సాంకేతిక నిపుణులని (టెక్నికల్ ఎక్స్ పర్ట్స్) పనుల్లో జాప్యం లేకుండా వెంటనే పూర్తి చేయాలనీ వరంగల్ పరిధి లోని 85 పాఠశాలల్లో పనులు గ్రౌండ్ అయ్యాయా అని అడిగి తెలుసుకు న్నారు. హెడ్ మాస్టర్ ల లిస్టులో పనులు పెండింగ్ లో ఉంటే అట్టి జాబితా అందజేయాలని పాఠశాల లో నిర్వహించబోయే పనుల నిర్వహణ పట్ల స్పష్టత ఉండాలని ఎన్ని రోజుల్లో పనులు పూర్తి చేస్తారో తెలియజేయాలన్నారు,ఇప్పటి వరకు పనులు మొదలు పెట్టని పాఠశాలల్లో పనులు ప్రారంభించాలని అన్నారు. పూర్తి కావాల్సిన పనులకు సంబంధించి ఏ ఈ లకు నిర్దిష్ట గడువు విధించి పూర్తి అయ్యేలా చూడాలన్నారు. హన్మకొండ వరంగల్ జిల్లాల పరిధి లో ఇప్పటివరకు పూర్తి అయిన పూర్తి చేయాల్సిన ఎలక్ట్రిఫికేషన్ పనుల వివరాలు అందించాలని పనులు పూర్తి చేయిం చాల్సిన బాధ్యత ఇంజనీరింగ్ అధికారులదే నని అన్నారు. డీసిల్టింగ్ పనుల పురోగతిని సమీక్షిస్తూ యంత్రాలు వెళ్ళలేని ప్రాంతాల్లో మాన్యువల్ గా సిల్టింగ్ పనులు నిర్వహించాలని నెల రోజుల నుండి కొనసాగుతున్న సిల్టింగ్ పనుల పురోగతి సంబంధ సమాచారం అందుబాటులో ఉండాలని పూర్తి చేయాల్సిన డీసిల్టింగ్ పనుల పై స్పష్టత అవసరం అని,ఇరిగేషన్ విభాగం వారితో సమ న్వయం చేసుకొని డిసిల్టింగ్ పనులు పూర్తి చేయా లని సిల్ట్ తీయగానే వెంటనే డంప్ యార్డు కు తరలించేలా చూడాలని హన్మకొండ పరిధి లో డిసిల్టింగ్ పనులు ఆశాజనకం గా లేదని ఈ ఈ అట్టి పనులను పర్యవేక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ఈ కృష్ణారావు, ఈఈలు రాజయ్య, శ్రీనివాస్, సంజయ్ కుమార్, డిఈ లు రవి కుమార్, సంతోష్ బాబు, శివానంద్, రంగా రావు, రవికిరణ్, సారంగం, అజ్మీరా శ్రీకాంత్, వరంగల్ ఎంఈఓ విజయ్ కుమార్, ఎంఎస్ఓ వరంగల్ అశోక్ కుమార్, ఎంఎస్ఓ ఖిలా వరంగల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సృజన కుటుంబానికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ ఎల్‌బినగర్ కు చెందిన న్యాయవాది కందుకూరి సజన ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి మాదిగ లాయర్స్ ఫెడరేషన్ ఆధ్వ ర్యంలో రూ.50,500 లను అందచేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు కుటుంబ సభ్యులకు మనో ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కొంగర పూర్ణ చందర్, హన్మకొండ బార్ అసోసి యేషన్ స్పోర్ట్స్ సెక్రటరీ పొలుమరి చిరంజీవి, అనిల్‌కుమార్, అమృతరావు,దుబ్బఅనిల్, సునీల్, జోషి పాల్గొన్నారు.

కేయూలో మెస్ మూసి వేయవద్దు

పరిపాలనా భవనం ముట్టడించిన విద్యార్థులు

రిజిస్ట్రార్ దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-హసన్‌పర్తి

కాకతీయ విశ్వవిద్యాలయంలో మెస్‌లను మూసివేయవద్దని పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గురువారం పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. విద్యార్థి సంఘం ప్రతినిధులు, విద్యార్థులు కేయూ పరిపాలనా భవనాన్ని ముట్టడించారు. అంతేకాకుండా కేయూలో మెస్‌లను మూసి వేస్తామని హాస్టల్ డైరెక్టర్ జారీ చేసిన సర్క్యులర్‌ను నిరసిస్తూ పీడీఎస్‌యూ నాయకులు కేయూ రిజిస్ట్రార్ దిష్టబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేయూ పీడీఎస్‌యూ కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో త్వరలో జరగబోయే గ్రూప్స్, డీఎస్సీ, వివిధ రకాల కాంపిటీటీవ్ పరీక్షలు ఉన్నాయని ఈ సమయంలో మెస్‌ను మూసివేయడం తగదన్నారు. మెస్‌ను మూసివేస్తామన్న సర్క్యులర్‌ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆందోళనకు దిగివచ్చిన హాస్టళ్ల డైరెక్టర్ సమ్మయ్య మాట్లాడుతూ హాస్టళ్లను మూసివేయమని ఎదావిధంగా మెస్‌లను కొనసాగిస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు శాంతించి నిరసనను విరమించుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు వినయ్, రాజు, శ్రవణ్, అర్జున్, గణేష్‌లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.





అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పరిశీలన

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని కంఠాత్మ కూర్, కౌకొండ, ధర్మారం గ్రా మాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల లను జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధికగుప్తా సంబంధిత అధికా రులతో కలిసి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ అమ్మఆదర్శ పాఠశాలల్లో మంచినీటి సమ స్యలు, టాయిలెట్ సమస్యలు లేకుండా తక్షణ మే పరిష్కరించాలని అమ్మ ఆ దర్శ పాఠశాలల్లో ఎలాంటి పనులు పెండింగ్‌లో ఉన్నా తక్షణమే పనులు పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశా లల విషయంలో నిర్లక్ష్యం వహించినచో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించా రు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ అఫ్జల్, సంబంధిత అ ధికారులు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



మర్రిపెల్లిగూడెంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-కమలాపూర్

మండలంలోని మర్రిపెల్లి గూడెంలో జమ్మికుం ట అమృ త హాస్పిటల్, ఆదిత్య మల్టీ స్పె షాలిటీ హాస్పిటల్ వైద్యులు గు రువారం ఉచిత మెగా వైద్య శి బిరాన్ని ఏర్పాటు చేశారు. ఉచి త వైద్య శిబిరానికి సుమారుగా 400 మంది రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి రూ.80 వేల విలువైన మందుల ఉచితంగా పంపిణీ చేసినట్లు వైద్యులు తెలిపారు. ఈ వైద్య శిబి రంలో సూపర్ స్పెషలిటీ వైద్యులు న్యూరాలజిస్టు డాక్టర్ భావనా రెడ్డి, గుం డె వైద్యనిపుణులు డాక్టర్ ప్రశాంత్‌రెడ్డి, జనరల్ ఫిజిషియన్ డాక్టర్ శ్రీనివాస్, ఛాతి వైద్యనిపుణులు డాక్టర్ విజేతరెడ్డి , హాస్పిటల్ సిబ్బంది తమ సేవలను అందించారు. ఉచిత వైద్యశిబిరం పట్ల మర్రిపెల్లిగూడెం గ్రామ ప్రజలు హ ర్షం వ్యక్తం చేస్తూ డాక్టర్లకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని శ్రీ మత్స్యగిరి స్వామి ఆలయానికి జిన్నా కపాకర్ రెడ్డి రేఖ దంపతులు బహూకరించిన రథాన్ని గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సామల బిక్షపతి, ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్, సర్పంచ్ కందగట్ల రవి, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, గ్రామ పెద్దలు జిన్నా ప్రతాప్సేనారెడ్డి, కపాకర్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా దొమ్మరి సంఘం కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-హసన్‌పర్తి

వరంగల్ ఉమ్మడి జిల్లా దొమ్మరి సంఘం కార్యవర్గం ఎన్నికలు గురు వారం వంగపహాడ్ శివారులో జరిగింది. ఈ ఎన్నికలలో గౌరవ అధ్యక్షులుగా హసన్‌పర్తికి చెందిన ముసుకు సుధాకర్, వంగపాడు గ్రామానికి చెందిన ముసుకు దేవేందర్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా ల్యాదెళ్ల గ్రామానికి చెందిన కలసాని రాజేష్ ను, ట్రెజరర్‌గా వంగాపహాడ్ గ్రామానికి చెందిన ముసుకు రాజమౌళిని ఎన్నుకున్నారు. వీరు ఈ పదవిలో మూడు సంవత్సరాలుగా బాధ్యతలు నిర్వహిస్తారని స్టేట్ కమిటీ సభ్యులు తెలిపారు. దొమ్మరి కులం ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ కార్యవర్గం సభ్యులు పనిచేస్తుందని వారు హామీ ఇచ్చారు. కులంలో మార్పు, యువతకు తోడ్పాటు చేకూర్చేలా ప్రభుత్వం దష్టికి సమస్యలను తీసుకెళ్తామన్నారు.

'పింగళి'లో బుద్ధ పూర్ణిమ వేడుక

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హనుమకొండ జిల్లా వడ్డేపల్లి లోని పింగళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్) లో 23 మే గురువారం రోజున బుద్ధ పూర్ణిమను పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బత్తిని చంద్ర మౌళి అధ్యక్షతన బుద్ధ పూర్ణి మ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్య క్ర మంలో ముందుగా ప్రిన్సి పల్ కళాశాలలోని బుద్ధ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్రమౌళి మాట్లాడుతూ బుద్ధ పూర్ణిమను బుద్ధ జయంతి అని కూడా పిలుస్తారు అని ఇది బౌద్ధమత స్థాపకుడు సిద్ధార్థ గౌతమ జన్మదినాన్ని స్మరించుకునే వార్షిక వేడుక అన్నారు ప్రపంచవ్యాప్తంగా ఉన్న బౌద్ధులకు ఇది ఒక ముఖ్యమైన పండగని గొప్ప వైభవంగా మరియు ఉత్సాహంతో జరుపు కుంటారు. సమాజంలో మానవీయ విలువలను పెంపొందించడంలో బుద్ధుని బోధనలు ఎంతగానో దోహదపడ్డాయని, ప్రపంచంలోని అన్ని దేశాలలోనూ బుద్ధుని ప్రబోధనలు విస్తతంగా ప్రచారం పొందాయని బుద్ధుడు సరళమైన తాత్వికత ఆచరణాత్మకతలలో సమాజాన్ని ప్రభావితం చేశారన్నారు. బౌద్ధం ముఖ్యంగా ధార్మిక రంగాన్ని విప్లవీకరించింది అని ఇందులో భాగంగానే నైతికతను, మానవీయ విలువలను, జోడించి సామాన్య మానవులకు ప్రజలకు చేరువయ్యే క్రమంలో ప్రజల భాషలో సాహిత్యాన్ని గొప్ప వాస్తు శిల్పకలను ప్రోత్సహించిందని ప్రిన్సిపల్ పేర్కొన్నారు.బౌద్ధం ముఖ్యంగా ధార్మిక రంగాన్ని విప్లవీకరించింది అని ఇందులో భాగంగానే నైతికతను, మానవీయ విలువలను, జోడించి సామాన్య మానవులకు ప్రజలకు చేరువయ్యే క్రమంలో ప్రజల భాషలో సాహిత్యాన్ని గొప్ప వాస్తు శిల్పకలను ప్రోత్సహించిందని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుహాసిని, పరీక్షల నియంత్రణ అధికారి అసిస్టెంట్ ప్రొఫెసర్ రామకష్ణ రెడ్డి, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

- **హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్**



నవతెలంగాణ-సుబేదారి

రైతులకు నకిలీవిత్తనాలను అమ్మినట్లయితే కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులు, విత్తనవ్యాపారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని వ్యాపారులను ఆదేశించారు. ఎవరైనా నకిలీ విత్తనాలను అమ్మినట్లయితే చట్ట ప్రకారం కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు. జిల్లాలో నకిలీ విత్తనాల నియంత్రణకు టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నకిలీ విత్తనాల నియంత్రణకు ఏర్పాటుచేసిన టాస్క్‌ఫోర్స్ కమిటీ విస్తృత తనిఖీలను నిర్వహిస్తుందన్నారు. నకిలీ విత్తనాలను విక్రయించే వారిపై తప్పకుండా కఠినచర్యలు తీసుకుంటామన్నారు. నాణ్యమైన విత్తనాలను నిర్దేశించిన ధరలకు మాత్రమే విక్రయించాలన్నారు. రైతులకు వివిధ పంటలకు సంబంధించిన విత్తనాలను నిర్దేశించిన ధరలకు కాకుండా అధిక ధరలకు విక్రయించినా చర్యలు ఉంటాయన్నారు. రైతులు కూడా నకిలీ విత్తనాలు కొని మోసపోకుండా తగినన్ని జాగ్రత్తలు తీసుకోవాన్నారు. తెల్లగుడ్డ సంచుల్లో ప్యాకింగ్ చేయబడిన విత్తనాలు, లైసెన్సుపొందిన ఒరిజినల్ విత్తన ప్యాకెట్లను అనుకరించడం, ప్యాకింగ్ లేకుండా అమ్మేవిత్తనాలు, అనుమతులు లేని మోసపూరిత వ్యక్తులు రాత్రికి రాత్రే విత్తనాలను చేరవేస్తూ విక్రయించడం, విడిగా ప్యాకింగ్ లేకుండా విత్తనాలను విక్రయించే వారి పట్ల రైతులు మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ రైతులకు సూచించారు.

ముఖ్యంగా పంటల సీజన్ కావడంతో పత్తి, మిరప లోనే నకిలీ విత్తనాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. నకిలీ విత్తనాల నియంత్రణకు వ్యవసాయ, పోలీస్‌శాఖల అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా రైతులకు ప్రతి విషయంలో విత్తన సరఫరా నుండి పండిన పంట సేకరించడం వరకు రైతుల శ్రేయస్సు, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, సెంట్రల్ జోన్ డీసీపీ భారీ, వ్యవసాయ శాఖ జెడి రవీందర్ సింగ్, వ్యవసాయ, పోలీస్ శాఖల అధికారులతో పాటు విత్తన వ్యాపారులు పాల్గొన్నారు.

బ్లాక్‌మెయిల్ చేసే అభ్యర్థిని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడించాలి

- **వరంగల్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి**



నవతెలంగాణ-శాయంపేట

జర్నలిజం పేరుతో వచ్చి బ్లాక్ మెయిల్ చేస్తూ కోట్లు సంపాదించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీ ఎన్నికలలో పట్టభద్రులు ఓడించాలని వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఎంతోమంది పెద్దవాళ్ళను బెదిరించి బ్లాక్ మెయిల్ చేస్తూ కుటుంబాలను నాశనం చేసిన వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వడం దౌర్భాగ్యమన్నారు. ఇలాంటి వ్యక్తులను పెద్దల చట్టసభకు పంపించవద్దని కోరారు. భూపాలపల్లి నియోజకవర్గంలో 14,800 మంది పట్టభద్రులు 18 బూత్‌ల్లో ఓటుహక్కు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. కేసీఆర్ సారథ్యంలో పెద్దల సభకు బిట్స్ పిలానీలో గోల్డ్ మెడల్ సాధించిన రాకేష్ రెడ్డిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించారని, పట్టభద్రులందరూ రాకేష్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని అన్నారు. ఖమ్మం, నల్గొండ, వరంగల్ చైతన్యవంతమైన జిల్లాలని, మంచి అభ్యర్థి రాకేష్ రెడ్డిని ఎన్నుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్‌ఎంపీపీ రామ్‌శెట్టి లతాలక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అరికిళ్ల ప్రసాద్, మాజీ ఉప సర్పంచ్ దైనంపల్లి సుమన్, పిఏసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, ఎంపిటిసి గడిపే విజయవిజయ్‌కుమార్, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి నందం, నాయకులు గంట శ్యాంసుందర్ రెడ్డి, ప్రభాకర్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

ఎంజీఎంలో వసతుల కొరత బీఆర్ఎస్ పాపమే

పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌కు సోయిలేదా..?

ఎంజీఎంలో జనరేటర్లపై నడుస్తున్నా అవాకులు, చెవాకులా..?

ప్రకృతి వైపరీత్యంతో

విద్యుత్ అంతరాయంతో ఇంతరాద్ధాంతమా

ఎంజీఎం సెంటర్‌లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఎంజీఎంలో వసతుల కొరత బీఆర్ఎస్ పాపమేనని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. ఎంజీఎంలో విద్యుత్ అంతరాయంపై సీఎం రేవంత్‌రెడ్డి తిరుపతి నుంచి స్పందించారు. స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని పురమాయించి ఎంజీఎంలో విద్యుత్ అంతరాయంపై సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతో వెంటనే స్పందించిన నాయిని రాజేందర్‌రెడ్డి ఎంజీఎం సెంటర్‌ను పరిశీలించి అక్కడి వైద్యులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎంజీఎంలో రోగులతో స్వయంగా మాట్లాడి విషయం తెలుసుకున్నారు. అనంతరం ఎంజీఎం సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ వర్కిగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోయిలేకుండా మాట్లాడుతున్నాడని ఆయన మండిపడ్డారు. విద్యుత్ అంతరాయం ఎవరి చేతుల్లో లేదని చిన్న చిన్న సమస్యల తలెత్తినప్పుడు తక్షణమే వాటి నివారణకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని అన్నారు. ఎంజీఎంలో విద్యుత్ అంతరాయం ఏర్పడినట్లు తిరుపతిలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి తనకు ఫోన్ చేసి సమస్యను వివరించారని వెంటనే ఎంజీఎం సెంటర్‌కు చేరుకొని వైద్యులను కలిసి విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు చెప్పారు. ప్రకృతి వైపరీత్యం వల్ల కరెంటు పోయిందని సంబంధిత అధికారులు తన దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. నాలుగు గంటల పాటు ఎంజీఎంలో కరెంట్ పోతే ఇంత రార్ధాంతం చేయడం బీఆర్ఎస్ నాయకులకు తగదన్నారు. గత 10 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పాలకులు ఎంజీఎంలో రిటైర్మెంట్ తప్ప రిక్రూట్‌మెంట్ చేయలేదన్నారు. గత పాలనలో ఎంజీఎంలో ఎన్నిసార్లు కరెంట్ పోయిందో లెక్కకట్టి చెబుతానని దుయ్యబట్టారు. రోగిని ఎలుకలు కొరికిన సందర్భాలను గుర్తు చేస్తూ ఎంజీంలో కనీసం రోగులకు వసతులు కల్పించడంలో గత పాలకులు పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. నాలుగు గంటలు కరెంట్ పోతే కరెంట్ గురించి మాట్లాడుతున్నారే తప్పా ఆరు నెలల్లో చేసిన అభివృద్ధి గురించి ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. సెంట్రల్ జైలు కూల్చివేసి రూ.700 కోట్లు ఎత్తుకుపోయిన విషయం, ఎమ్మెల్యేలు జిల్లా మీద పడి దోచుకుతిన్న విషయం ప్రజలు గుర్తించే ఎన్నికల్లో ఓడించారన్నారు. ప్రజలు మార్పు కోసం కాంగ్రెస్‌ను గెలిపించారని ఆ నమ్మకంతోనే ప్రజలకు మెరుగైన పాలనను అందిస్తామన్నారు. ఎంజీఎంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి రోగులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఎంజీఎం సిబ్బందిని ఒకటే కోరుతున్నామని రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా సేవలు అందించాలన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎంజీఎంలో జరిగిన తప్పిదానికి పూర్తి బాధ్యత గత పాలకులదేనని అన్నారు. ఎంజీఎంలో ఉన్న మిషనరీని ఎందుకు వాడలేదని, వారంటీ ఉన్నా చెదలు పట్టి మూలన పడేసిన మిషనరీని గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు రిపేర్ చేయించలేదని మండిపడ్డారు. వరంగల్‌లో ప్రఖ్యాతిగాంచిన సెంట్రల్ జైలును కూలగొట్టి వాటి పత్రాలను మహారాష్ట్రలో తాకట్టు పెట్టి వేళ కోట్ల రూపాయలు కమిషన్‌ల పేరుతో దండుకున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేటే హాస్పిటల్‌కు లాభం చేకూర్చే విధంగా గత ఆర్ఎస్ ప్రభుత్వం పనిచేసిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వెంట కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, రాములు, మామిండ్ల రాజు, చీకటి శారదాఆనంద్, జిల్లా ఒబిసి డిపార్టుమెంటు చైర్మన్ బొమ్మతి విక్రం, మాజీ కార్పొరేటర్లు, పుప్పాల ప్రభాకర్, వీరగంటి రవీందర్, సీనియర్ నాయకులూ బిన్నీ లక్ష్మణ్, మొహమ్మద్ సమాద, గన్నారపు సంగీత కుమార్, గోల్కొండ సాంబయ్య, డాక్టర్ శ్రవణ్, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కష్టపడాలి

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



నవతెలంగాణ-శాయంపేట

వరంగల్-నల్గొండ-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండల కేంద్రంలోని నవోదయ హైస్కూల్లో గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అధ్యక్షతన పట్టభద్రుల ఎమ్మెల్సీ సన్నాహక సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రజల తరఫున ప్రశ్నించే వ్యక్తి తీన్మార్ మల్లన్నను భూపాలపల్లి నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్సీగా గెలిపించుకోవాలని సూచించారు. జీవో నెంబర్ 46,317 ఇతర ఉద్యోగ సమస్యలపై కాంగ్రెస్ కేబినెట్ సబ్ కమిటీ వేసి పరిష్కరిస్తుందని అన్నారు. గత 15 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజా వ్యతిరేక విధానాలపై తీన్మార్ మల్లన్న పోరాటం చేసినట్లు గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన ప్రతి హామీని నెరవేరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, మాజీ సర్పంచ్ లు అబ్బు ప్రకాష్ రెడ్డి, చిట్టిరెడ్డి రాజిరెడ్డి, మాజీ ఎంపిటిసి కొమ్ముల భాస్కర్, నాయకులు వైనాల కుమారస్వామి, డిటి రెడ్డి, చిందం రవి, రవిపాల్, మార్కండేయ, కట్టయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరుతూ గురువారం హసన్‌పర్తిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ పట్టభద్రులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటును మల్లన్నకే వేయాలని అభ్యర్థించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్‌కుమార్, మాజీ అధ్యక్షుడు ఆరెల్లి వెంకటస్వామి, నాయకులు వీసం సురెందర్‌రెడ్డి, పెద్దమ్మ నర్సింహరాములు, బల్సుకూరి శ్రీనివాస్, జన్ను రవీందర్, కోడెల మురళి, పోతరాజు ప్రభాకర్, గొర్రె కిరణ్, తాళ్ల మధు, మట్టెడ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆర్ట్స్ కళాశాలలో బుద్ధ పూర్ణిమ వేడుక

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాలలో గురువారం బుద్ధ పూర్ణిమను పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపల్ సుంకరి. జ్యోతి అధ్యక్షతన బుద్ధ పూర్ణిమ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా ప్రిన్సిపల్ కళాశాలలోని బుద్ధ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జ్యోతి మాట్లాడుతూ సమాజంలో మానవీయ విలువలను పెంపొందించడంలో బుద్ధుని బోధనలు ఎంతగానో దోహదపడ్డాయని, ప్రపంచంలోని అన్ని దేశాలలోనూ బుద్ధుని ప్రబోధనలు విస్తతంగా ప్రచారం పొందాయని బుద్ధుడు సరళమైన తాత్వికత ఆచరణాత్మకతలలో సమాజాన్ని ప్రభావితం చేశారన్నారు. వైదిక మతంలోని అంచివేత నుంచి దళిత పీడిత అట్టడుగు వర్గాలను విముక్తి చేశాడు బుద్ధుని ఉపదేశంలో నాలుగు గొప్ప సత్యాలు ఉన్నాయని, అది లోకం దుఃఖమయం దుఃఖానికి మూలం కోరిక కోరికలను నివారించడం ద్వారా దుఃఖాన్ని నివారించవచ్చని ఆమె పేర్కొన్నారు. బౌద్ధం ముఖ్యంగా ధార్మిక రంగాన్ని విప్లవీకరించింది అని ఇందులో భాగంగానే నైతికతను, మానవీయ విలువలను, జోడించి సామాన్య మానవులకు ప్రజలకు చేరువయ్యే క్రమంలో పాళీ వంటి ప్రజల భాషలో సాహిత్యాన్ని గొప్ప వాస్తు శిల్పకలను ప్రోత్సహించిందని ప్రిన్సిపల్ జ్యోతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్, అసిస్టెంట్ రిజిస్టర్ సరళ దేవి, అధ్యాపకులు, బోధ నేతల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

శాయంపేట : బుద్ధుడు చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగుల పవన్ కళ్యాణ్ అన్నారు. మండలంలోని పత్తిపాక గ్రామంలో పూలే యువజన సంఘం అధ్యక్షులు చెలుపురి శ్రీకాంత్ ఆధ్వర్యంలో గురువారం బుద్ధ పూర్ణిమ జయంతి వేడుకలు నిర్వహించగా ముఖ్యఅతిథిగా పవన్ కళ్యాణ్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి జ్ఞానాన్ని బోధించిన మొదటి వ్యక్తి బుద్ధుడని కొనియాడారు. బుద్ధుడి మార్గాన్ని అనుసరించిన దేశాలు అభివృద్ధి చెందాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏబిఎస్ఎఫ్ జిల్లా నాయకులు రజని, పూలే యువజన సంఘం నాయకులు పిట్టల వికాస్, సన్నీ చందు, నాగరాజు, మనోజ్, రామనారాయణ పాల్గొన్నారు.



ప్రమాదవశాత్తు వాగులో పడి మహిళ మృతి

నవతెలంగాణ-నడికూడ

బట్టలు పిండడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి నడికూడ వాగులో పడి ఓ మహిళ మృతిచెందినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కమలాపూరం మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన గుండెకారి రాధ (55) తన చిన్న కుమార్తె లక్ష్మీ ఇంటికి వచ్చింది. 22న బుధవారం నడికుడ వాగులో బట్టలు శుభ్రం చేయడానికి వెళ్లి ఇంటికి తిరిగి రాకపోయేసరికి వాగు పరిసరాలు, చుట్టుపక్కలా వేదికినా ఆచూకి లభించలేదు. గురువారం ఉదయం వాగులో తమ తల్లి మృతదేహం కనిపించినట్లు మృతురాలి కుమార్తె లక్ష్మీ చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మద్యం మత్తులో వ్యక్తి మృతి

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని చర్లపల్లికి చెందిన దూదిపాల ఇంద్రసేనారెడ్డి (50) మద్యానికి బానిసై బుధవారం రాత్రి గ్రామంలోని మసీదు వద్ద సిమెంట్ బెంచీపై పడుకుని తుదిశ్వాస విడిచారు. గురువారం ఉదయం గ్రామస్తులు చూ కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుడి భార్య దూదిపాల శోభ స్వగ్రామానికి చేరుకొని భర్త మృతిపై ఎవరిపై అనుమానం లేదని మద్యం మత్తులో లేక గుండెపోటుతో మృతి చెందవచ్చునని పరకాల పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతుడి భార్య శోభ ఫిర్యాదు మేరకు పరకాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు. మతుడికి ఒక కొడుకు శ్రీపాల్ రెడ్డి, కూతురు రక్షిత ఉన్నారు.

భూసార పరీక్షలు ఏవి ?

వ్యవసాయ క్లస్టర్లలో అంతంత మాత్రమే

నవతెలంగాణ-చెన్నారావుపేట

సాగులో ఎరువులు వినియోగం తగ్గించడంతోపాటు పంట దిగుబడి పెంచడంలో భూసార పరీక్షలే కీలకం. చెన్నారావుపేట మండలంలో ఈ పరీక్షలు ఆటకెక్కాయి. నెల సారవంతంపై అవగాహన లేక రైతులు ఇష్టానుసారంగా ఎరువులు వినియోగిస్తున్నారు. దీంతో పెట్టుబడి పెరగడంతో పాటు పోషకాలు తగురీతిలో అందగా భూమి నిస్సారమై పోతుంది. రైతులు సాగులో పంట దిగుబడి పెరగాలనే ఆశతో నత్రజని భాస్వరం, పొటాషియం ఎరువులకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. దీంతో నీళ్లల్లో క్రమంగా సమూల్యత లోపిస్తుంది. ఈ మూడే కాకుండా 16 రకాల సూక్ష్మదాతు పోషకాలు ఉంటేనే మొక్కలు ఎదుగుదల అణువుగా ఉంటుంది, ఇందులో జింకు, బోరన్ ,మంగనిష్ ,ఐరన్, ఫాస్పరస్, పొటాషియం, నైట్రోజన్, క్యాల్షియం, కాపర్, సల్ఫర్ ,మెగ్నీషియం, క్లోరిక్ ,కార్బన్, హైడ్రోజన్ ఆక్సిజన్ వంటివి ఉన్నాయి. నెలలో ఇవి సమానంగా ఉన్నందున వీటి నిర్ధారణకు భూసార పరీక్షలు తప్పనిసరి గతంలో ప్రభుత్వం ఏటా నీటిలభ్యత ఉన్న ప్రాంతంలో 10 ఎకరాలకు ఒక్క మట్టి నమూనను, వర్షాధారిత 25 ఎకరాలకు మట్టి నమూనాను సేకరించి పరీక్షలు చేసి రైతులకు నేల పరిస్థితులపై అవగాహన కల్పించేది అయితే ప్రస్తుతం ఆ పరిస్థితి కానరావడం లేదు.

రైతు వేదుకను నిర్మించి విస్మరణ

మండలంలో చెన్నారావుపేట, ఉప్పరపల్లి, జల్లి, అమీనాబాద్ మొత్తం నాలుగు క్లస్టర్లు ఉన్నాయి, వీటి పరిధిలో సుమారు 20 వేల ఎకరాలు వివిధ రకాల పంటలు సాగుతాయి దాదాపు 91 57 వేల మంది రైతులు ఉన్నారు. ఏటా వర్షాకాలం సీజన్లో వరి, పత్తి ,మిర్చి, మొక్కజొన్న తదితర పంటలు సాగు చేస్తున్నారు. అయితే భూసార పరీక్షలపై అవగాహన లేకపోవడంతో ఎరువులు ఎంత మోతాదులో వినియోగించాలనే విషయం తెలియక రైతులు నష్టపోతున్నారు. గతంలో వ్యవసాయ విస్తరణ అధికారులు తమ పరిధిలో మట్టి నమూనాలను సేకరించి ప్రయోగశాలకు పంపించి రైతులు ఏ పంటలు వేసుకోవాలో ఎంత మోతాదులో ఎరువులు వాడల్లో సూచించేవారు. ఐదేళగా రైతులే నేరుగా ప్రయోగశాలకు మట్టి నమూనాలను తీసుకురావాలని గత ప్రభుత్వాలు నిర్వహించింది అయితే అవగాహన లోపంతో రైతురి ప్రక్రియను సద్వినియం చేసుకోలేకపోతున్నారు. గత ప్రభుత్వం రైతు వేదికలు నిర్మించి భూసార పరీక్షలు కిట్టు అందించిన మూడేళ్లగా సరపర నిలిచిపోయింది, దీంతో రైతు వేదికల్లో మట్టి పరీక్షలు పూర్తిగా నిలిచిపోయాయి.

ఈవీఎం స్ట్రాంగ్ రూములను పరిశీలించిన కలెక్టర్



నవ తెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని లోక్‌సభ ఎన్నికల ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను జనగామ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం తనిఖీ చేశారు. 15-వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలో ఉన్న 099-ఘనపూర్ (స్టేషన్), 100-పాలకుర్తి శాసనసభ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఈవీఎంలను స్ట్రాంగ్ రూములలో భద్రపరచగా, సాధారణ తనిఖీలో భాగంగా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూముల వద్ద ఏర్పాటు చేసిన భద్రతను, రికార్డుల నిర్వహణ, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ, తదితర వాటిపై ఆరా తీసి, తగిన సూచనలు చేశారు. ఈ తనిఖీలో ఆయన వెంట సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్‌ఓ



నవతెలంగాణ-కొడకండ్ల

కొడకండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి హరీష్‌రాజ్ గురువారం మధ్యాహ్నం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. చుట్టూ పరిసర ప్రాంతాలు అసభ్యకరంగా ఉన్నాయని, పరిసరాల పరిశుభ్రత,జంగల్ కటింగ్ కోసం ఒక దరఖాస్తు రాసి జిల్లా కేంద్రాన్ని పంపాలని డాక్టర్ ఆదేశించారు. అనంతరం రోజువారి ఓపి రికార్డును ఉద్యోగుల హాజరు పట్టికను తనిఖీ చేశారు. ఆరోగ్య సిబ్బంది అంతా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి మందులు పంపిణీ చేయాలని. లేని పక్షంలో సిబ్బందిపై కఠిన చర్య తీసుకుంటామని హెచ్చరించారు. డాక్టర్ హరికష్ణ సిబ్బంది కొరత ఉందని వర్షాకాలంలో ఆరోగ్య కేంద్రం కురిసి గదులలో నీరు నిల్వ ఉంటుందని డిఎంహెచ్ ఓ దష్టికి తెచ్చారు. సిబ్బంది కొరత గురించి కలెక్టర్ దష్టికి తీసుకెళ్తానన్నారు.



పాసు పుస్తకం కోసం కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తన తల్లిదండ్రులు కొనుగోలు చేసిన భూమిని ఎంతో నమ్మకంతో తన భార్య పేరు మీద ఆర్‌ఓఆర్ లో రిజిస్ట్రేషన్ చేయగా, తన భార్య ఇతరులకు విక్రయించిందని, సదరు రిజిస్ట్రేషన్‌ను రద్దుపరిచి తనకు పాసుబుక్ ఇప్పించాలని చిలుపూరు మండల కేంద్రానికి చెందిన బోళ్ల రాజ్ కుమార్ మరికొంతమంది బంధువులతో కలిసి గురువారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. తన భార్య స్వప్న ప్రస్తుతం తనతో ఉండడం లేదని, కుటుంబ కలహాలతో తల్లి గారి ఇల్లు అయిన కాజీపేట మండలం రామ్‌పేట గ్రామంలో నివసిస్తుందని, తనకుగాని తమ తల్లిదండ్రుల గాని తెలియకుండా భూమిని ఇతరులకు విక్రయించిందని, సదరు రిజిస్ట్రేషన్ రద్దు పరచి తనకు పాస్ బుక్ ఇప్పించాలని కోరారు.



బాధితుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని రామవరం గామానికి చెందిన మేటి రాములు కుమారులు శివ, శ్రవణులు రోడ్డు ప్రమాదాన్ని గురై ఇద్దరు మతి చెందగా ఆ కుటుంబాన్ని గురువారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆ కుటుంబానికి బీఆర్‌ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రామోజీ, ఎంపీటీసీ చెంచు మనెమ్మ రాజిరెడ్డి, వైస్ చైర్మన్ మేటి సోమ రాములు పాల్గొన్నారు.



పచ్చదనాన్ని పెంపొందించాలి

జెడ్పీ సీఈఓ, ఇంచార్జి డీపీఓ అనిల్ కుమార్

నవతెలంగాణ-వరంగల్ డెస్క్

వర్షాకాలం సమీపిస్తున్నందున నర్సరీలలోని మొక్కలను సంరక్షించి విరివిగా ప్లాంటేషన్ చేపట్టి గ్రామాలలో పచ్చదనాన్ని పెంపొందించాలని జడ్పీసీఈఓ, ఇంచార్జి డీపీఓ అనిల్కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీతో పాటుగా పల్లె ప్రకతి వనాలను, నర్సరీ, డంపింగ్ యార్డు, క్రిమిటోరియంను గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామ పంచాయతీ స్థిర ఆస్తి వివరాలను తెలుసుకోవడంతో పాటు రికార్డులను పరిశీలించారు. తడి, పొడి చెత్తను వేరు చేసి డంపింగ్ యార్డుకు తరలించాలని సూచించారు. ఆయన వెంట ఎంపీఓ, ఇంచార్జి ఎంపీడీఓ అరవింద్‌చౌదరి, పంచాయతీ కార్యదర్శి కందకట్ల శ్రీధర్ తదితరులున్నారు.



ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతుడికి పట్టం కట్టాలి

మాజీ మంత్రి హరీష్‌రావు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

వరంగల్, ఖమ్మం, నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతుడికి పట్టం కట్టాలని మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. గురువారం మండలంలోని ఎలుకట్టే శివారు పిఎస్ఆర్ హైస్కూల్లో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో కలిసి మాట్లాడారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలతో ప్రజలు ఓట్లు వేసి గెలిపించారని మళ్లీ అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా విద్యావంతుడైన ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించాలని విద్యావంతులను కోరారు. ఈ ఎన్నికలు ఒక బ్లాక్ మెయిలర్‌కు, ఒక విద్యావంతుడికి మధ్య జరుగుతున్న పోటీ అని అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి రేవంత్‌రెడ్డి ఇప్పటివరకు ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదని విమర్శించారు. అమెరికాలో ఏడళ్ల పాటు పలు అంతర్జాతీయ కంపెనీలో ఉద్యోగం చేసిన రాకేష్‌రెడ్డి ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చాడని ఆయనను, పెద్దల సభకు పంపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ తరపున నిలబడిన తీన్మార్ మల్లన్న ఒక గజదొంగ అని సోషల్ మీడియా వేదికగా చేసుకుని ప్రశ్నించే గొంతు అని చెప్పి ప్రజల్లోకి వెళ్లిన వ్యక్తి అదే సోషల్ మీడియాని అడ్డం పెట్టుకొని జోరుగా బ్లాక్ మెయిలింగ్ దందాలు చేసి డబ్బులు వసూలు చేశారని విమర్శించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, శంకర్ నాయక్, జడ్పీటిసి మంగళపల్లి శ్రీనివాస్, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, పానుగోటి సోమేశ్వరరావు, కుర్ర శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీ బైకు దగ్ధం

నవతెలంగాణ-బచ్చన్నపేట

ప్రమాదవశాత్తు వ్యవసాయ కూలీ రైతు బైక్ దగ్ధమైన సంఘటన గురువారం ఉదయం చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే.. మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన మేక రవి తన ద్విచక్ర వాహనాన్ని తీసుకొని బావి దగ్గరికి వెళ్లి పక్కనపెట్టి పాలను సేకరించడానికి వెళ్లడంతో అకస్మాత్తుగా బైకు దగ్ధమైనట్లుగా గమనించి వెంటనే అక్కడికి వచ్చి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. అప్పటికే తన ద్విచక్ర వాహనం పూర్తిగా దగ్ధమైందని తెలిపారు.

తీన్మార్‌ను మల్లన్నను అధిక మెజార్టీతో గెలిపించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి



నవతెలంగాణ-జనగామ

సీపీఐ(ఎం) మద్దతు తెలిపిన ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీగా అధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి కోరారు. గురువారం జనగామ పట్టణంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో పట్టణ ముఖ్య నాయకుల సమావేశానికి పట్టణ కమిటీ సభ్యులు బోట్ల శ్రవణ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మోకు కనకారెడ్డి పాల్గొని మాట్లాడుతూ పట్టభద్రుల ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను గెలిపించి బీజేపీ మతతత్వ పార్టీని చిత్తుగా ఓడించాలని కోరారు. పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ ప్రజలకు ఒరుగబెట్టిందేమీలేదని విమర్శించారు. సమావేశంలో జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, పట్టణ బూడిద గోపి, అజారుద్దీన్, కళ్యాణం లింగం, బాల్నే వెంకటమల్లయ్య, పల్లెర్ల లలిత తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘనపురం : ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను అధిక మెజార్టీతో గెలిపించాలని జనగామ టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు బుర్ర రమేష్ గౌడ్, నిమ్మ భగవాన్‌రెడ్డి కోరారు. నిరంతరం ప్రజా సమస్యలపై గొంతెత్తి నినదించే అలుపెరుగని పోరాట యోధుడు తీన్మార్ మల్లన్నకు యూటీఎఫ్ పూర్తి మద్దతు ఇస్తున్నట్టు తెలిపారు.కార్యక్రమంలో టీయూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రావుల వెంకటేశ్వర్లుగౌడ్,కార్యదర్శులు లకావత్ ఈర్యా, రేణికుంట్ల మురళి, కేమిడి భాస్కర్, ఆయా మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అజ్మీరా భీమా, లక్షణ్‌గౌడ్, గోవర్ధన్‌గౌడ్, వేణుగోపాల్‌గౌడ్, దేవానాయక్, శివలింగం రాజమౌళి పాల్గొన్నారు.

శాసనమండలి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నకు పట్టబదుర్లు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ప్రశ్నించే గొంతుకను శాసనమండలికి పంపాలని జెడ్పీటిసి గుడి వంశీధర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శివకుమార్ అన్నారు.గురువారం మండలంలోని అన్ని గ్రామాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గణపతి విజయ మనోహర్ భాస్కర్ ఎంపిటిసిలు బిక్షపతి సిద్దులు ముఖ్య నాయకులు దిలీప్ రెడ్డి నాగేందర్ ఆంజనేయులు రాజు అనిల్ అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుకను చట్టసభలకు పంపాలి



మాజీ ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, సుంకె రవిశంకర్

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

వరంగల్, ఖమ్మం నల్లగొండ పట్టబద్రుల ఎమ్మెల్సీ స్థానానికి జరుగుతున్న ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుకను చట్టసభలకు పంపాలని మాజీ ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, సుంకే రవి శంకర్ అన్నారు. గురువారం మండలంలోని పాంనూర్, ఇప్పాగూడెం గ్రామాల్లో గ్రామ అధ్యక్షులు సంపత్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ఎన్నకూస రాంనర్సయ్య అధ్యక్షతన జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల ముందు మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు ప్రజల సమస్యలను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యానికి తోడు రైతుబంధు, రైతు బీమా అమలులో చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదన్నారు. కారు గుర్తుపై గెలిచిన కడియం శ్రీహరి అధికార దాహంతో కాంగ్రెస్ లో చేరినందున ఆ పార్టీకి బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ నెల 27న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో ఏనుగుల రాకేష్‌రెడ్డి గుర్తుపై గీత గీసి, కాంగ్రెస్‌కు వాత పెట్టి, పట్టభద్రుల తలరాతను మార్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కనకం గణేష్, జక్కుల పర్శరాములు, కో ఆప్షన్ సభ్యులు మైబు పాషా, మాజీ సర్పంచ్ అక్కిరెడ్డి ఆగారెడ్డి, కలకోల నరేందర్, పావని, యూత్ నాయకులు బొంకూరి మహేష్, గాదె రాజు, పదిర శ్రవణ్, నరేష్, సురేందర్, ఒగ్గు రాజు, కలకోట శివకుమార్, జీడి మోషే, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బచ్చన్నపేట గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇర్రి రమణారెడ్డి, వడ్డేపల్లి మల్లారెడ్డి, కొండి వెంకటరెడ్డి,ముద్దసాని అనిల్, గోవర్ధన్‌రెడ్డి, కైసర్ తదితరులు పాల్గొన్నారు.

కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

రైతులను మోసం చేస్తే ఉపేక్షించేది లేదు

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రైతులకు కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని, వారిని మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్ అన్నారు. సమీకత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో డీసీపీ సీతారాం, ఏసీపీ అంకిత్ కుమార్ శంఖ్వార్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వానాకాలం పంట గురించి విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల డీలర్లకు గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలు ఎక్కువగా వ్యవసాయంపైనే ఆధారపడి జీవనం సాగిస్తుంటారన్నారు. జిల్లాలో మొత్తం (237) విత్తనాలు, (238) ఎరువులు, (183) పురుగు మందుల లైసెన్స్ డీలర్లు ఉన్నారని తెలిపారు. జిల్లాలో వ్యవసాయ శాఖ, పోలీసు శాఖ, రెవెన్యూ శాఖ, విత్తన, ఎరువుల డీలర్లు సమన్వయంతో పనిచేయాలని, నకిలీ, కల్తీ విత్తనాల సరఫరా జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. వానాకాలం పంట కోసం నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని పేర్కొన్నారు. రైతులు, విత్తనాల విషయంలో ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే ఈ టోల్ ఫ్రీ నంబర్ ద్వారా 9398616041 వ్యవసాయాధికారులను సంప్రదించాలని కోరారు. అలాగే రైతుల సమస్యలపై వెంటనే స్పందించి, పరిష్కరించాలని, వారి సందేహాలను ఎప్పటికప్పుడు నివత్తి చేయాలని, వారికి అవసరమైన సలహాలు, సూచనలను అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామస్థాయిలో రైతులకు నాణ్యమైన విత్తనాల కొనుగోలుపై రైతు వేదికల్లో విస్తతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ క్రమంలో క్షేత్రస్థాయిలో ఎంఏఓలు, ఏఈఓలు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని పేర్కొన్నారు. ఎక్కడైనా నిబంధనలు ఉల్లంఘించి నకిలీ విత్తనాలు విక్రయిస్తే దుకాణాల యజమానులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జిల్లా పోలీసు శాఖ, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులతో టాస్క్ ఫోర్స్ బందాలను ఏర్పాటు చేయాలని, విస్తత తనిఖీలు నిర్వహించాలన్నారు. రోజూ వారీ నివేదికను సమర్పించాలని, ప్రతి నెల 5వ తేదీ లోపు ఫార్మ్ - డీ ను ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. డీలర్లందరూ విత్తన చట్టానికి లోబడి, నిబంధనలను అనుసరిస్తూ వ్యాపారం నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నకిలీ విత్తనాల విక్రయాలు చేయరాదని తెలిపారు. ఎప్పటికప్పుడు స్టాక్ బోర్డు, స్టాక్ రిజిస్టర్ విధిగా నమోదు చేయాలన్నారు. సీడ్ డీలర్లు సైతం సీడ్ సర్టిఫికేషన్ ఉన్న విత్తనాలను మాత్రమే కొనాలని, ఎటువంటి అలసత్వం తగదని, రైతులు కొనుగోలు చేసిన ప్రతి ఎరువులు, విత్తనాలు, పురుగు మందులకు దుకాణదారులు తప్పనిసరిగా రసీదును ఇవ్వాలని పేర్కొన్నారు.

అనంతరం డీసీపీ సీతారాం మాట్లాడుతూ విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల విక్రయాల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని, దుకాణదారులు కల్తీ విత్తనాలు అమ్మినా, కాలపరిమితి లేని విత్తనాలు అమ్మినా, లైసెన్స్ లేకుండా లేదా లైసెన్స్ రెన్యూవల్ చేయకుండా వ్యాపారం చేసినా, విత్తనాల కంపెనీలకు సంబంధించిన లేబుల్స్ సరిగా లేకపోయినా, ధరల పట్టిక రికార్డులు సక్రమంగా నిర్వహించకపోయినా, విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు బిల్లులు ఇవ్వకపోయినా, బిల్లుల్లో లాట్ నెంబర్లు రాయకపోయినా, నెలవారీ నివేదికలు సంబంధిత అధికారులకు సమర్పించకపోయినా దుకాణదారుల యజమానులపై విత్తనాల చట్టం - 1966, సీడ్ రూల్స్ - 1968, సీడ్ కంట్రోల్ ఆర్డర్ - 1983, ఈసీ చట్టం - 1955 కింద.. కేసులు నమోదు చేసి, ఒక నెల నుంచి ఏడేళ్ల వరకు జైలు శిక్ష విధించడం జరుగుతుందని హెచ్చరించారు. అంతకుముందు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల విక్రయాలపై డీలర్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. అనంతరం నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు రైతులకు విక్రయిస్తామని అధికారులు, డీలర్లు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డీఏఓ వినోద్ కుమార్, విత్తనాల అసోసియేషన్ ప్రెసిడెంట్ పజ్జూరి గోపయ్య, ఏ.డి. ఏ లు, అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, విత్తన, ఎరువుల డీలర్లు, పురుగు మందుల దుకాణదారుల యజమానులు, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గొంతుక తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

ప్రొఫెసర్ వెంకటనారాయణ



నవతెలంగాణ-ములుగు

ప్రజల గొంతుక తీన్మార్ మల్లన్నను గెలిపించాలని ప్రొఫెసర్ వెంకటనారాయణ పిలుపునిచ్చారు.తెలంగాణ ఉద్యమ సెంటిమెంటును ఉపయోగించుకొని రాష్ట్రం రాగానే ముఖ్యమంత్రిగా దశాబ్ద కాలం రాష్ట్రాన్ని అన్ని రంగాలలో దోపిడి చేసి ప్రజలను ఉద్యమకారులను అణిచివేసి నియంత్ర పాలన సాగించిన కేసీఆర్ ప్రజల ఆగ్రహాన్ని చవి చూసి పదవీచ్యుతుడు అయిన పార్టీని రాజకీయంగా బొంద పెట్టవలసిన అవసరం ఉందని పట్టవద్రులు, ఉద్యమకారులు ముఖ్యంగా నిరుద్యోగులు గుర్తించాలన్నారు. ప్రజా స్వామ్యాన్ని సామాజిక న్యాయాన్ని విద్యా వైద్య రంగాలను భ్రష్టు పట్టించిన బిఆర్ఎస్ పార్టీని ప్రజలు మట్టి కరిపించారని, ఉద్యోగాల భర్తీ కొరకై నోటిఫికేషన్లు ఇచ్చి ప్రశ్నపత్రాలను తెగ నమ్ముకొని లక్షలాదిమంది నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టిన కల్వకుంట పార్టీని మళ్ళీ కోలుకోకుండా పాతర పెట్టాల్సిన అవసరం ఉందని ప్రొఫెసర్ కూరపాటి యువతకు పిలుపునిచ్చారు.కంద్ర ప్రభుత్వ సంస్థలలో 30 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ అవి నింపకుండా ఎస్సీ, ఎస్టీ బీసీ నిరుద్యోగ యువతకు తీవ్ర అన్యానికి గురిచేసిన మోడీ పార్టీకి కూడా పట్టభద్రుల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని యువతకు హితవు పలికారు. గత పది సంవత్సరాలలో నిరుద్యోగ సమస్య మరింత పెరిగిపోయినప్పటికీ కార్పొరేట్ సంస్థలనే నమ్ముకున్న మోడీ 50 సంవత్సరాల పాటు ఎదిగిన ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని నిర్వీర్యం చేశాడని విమర్శించారు. పేద ప్రజలపై ప్రత్యక్ష పరోక్ష పనులను పెంచి కార్పొరేట్లకు దోచి పెట్టాడని ప్రొఫెసర్ కూరపాటి దుయ్యబట్టారు.జిఎస్టి డీజిల్ పెట్రోల్ గ్యాస్ పన్నులు ధరలు పెంచి పేదల నిత్యవసర సరుకుల ధరలు 200 శాతం పెంచడం జరిగిందని అన్నారు. సమావేశంలో ములుగు జిల్లా సాధన జాక్ చైర్మన్ ముంజల బిక్షపతి, వేముల సారంగం బీసీ సంఘ నాయకులు, శీతంశెట్టి మురళి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా రమేష్

నవతెలంగాణ-చిన్న గూడూరు

ఉగ్గంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కంచనపల్లి రమేష్ గురువారం నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు రజనీకాంత్ ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గండ్ల భద్రయ్య, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు వెంకట్య, మండల యూత్ ప్రధాన కార్యదర్శి దాసరి రాజు, గ్రామ ఉపాధ్యక్షుడు మేగ్య, ఇందిరమ్మ కమిటీ ఉపాధ్యక్షులు యాకన్న, ప్రధాన కార్యదర్శి శ్రీ పాల్, సేవాలాల్ కమిటీ అధ్యక్షుడు జగన్, తదితరులు ఉన్నారు.

యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-దంతాలపల్లి

మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన గురువారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని బొడ్లాడ గ్రామానికి చెందిన కట్ల వంశీ (19) అనే యువకుడు కూలీనాలీ చేస్తూ జీవనం కొనసాగించేవాడు. గత కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఈనెల 21న సాయంత్రం గడ్డి మందును తీసుక వచ్చి తాగుతుండగా తల్లి చూసి తొర్రూర్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకువెళ్లారు. అక్కడ పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎంకి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మతి చెందాడు.



నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా

నవతెలంగాణ-మల్హర్‌రావు

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మరమ్మతుల పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి బడులు పున ప్రారంభం నాటికి పూర్తియ్యేలా పనుల్లో వేగం పెంచాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేస్ మిశ్రా ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అంధించడానికి ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాటశాలలకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారబించింది.ఈ పనులను గురువారం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేస్ మిశ్రా మండలంలోని కొండంపేట, కొయ్యూర్ గ్రామ శివారు లోని పి వి నగర్ ,తాడిచెర్లలోని ఎస్సి కాలనిలో ప్రాథమిక పాఠశాలల్లో చేపట్టిన అభివద్ధి పనులను పరిశీలించి, జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మత్తు పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు ప్రాథమిక పాఠశాలల్లో మరుగుదొడ్లు, ఆవరణలో వివిధ రకాల పండ్ల మొక్కలను నాటాలని సూచించారు. ఎత్తు పల్లాలు లేకుండా పాఠశాల అవరణను ఉపాధి హామీ పథకం పనులు చేపట్టి మట్టితో నింపాలన్నారు.విద్యార్థులు చేతులు కడుక్కోవడానికి వీలుగా వాషింగ్ ప్లాట్ఫామ్ ఏర్పాటు చేయాలని ఎంపీడీవోను ఆదేశించారు. పనులు వేగంగా జరగాలని పాఠశాల పునః ప్రారంభం నాటికి అన్ని పనులను పూర్తి చేసి పాఠశాలలను ఆహ్లాదకరంగా తయారు చేయాలని ఆయన పేర్కొన్నారు. అనంతరంకొండంపేట గ్రామంలో వరిదాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిరైతులతో ముఖాముఖి నిర్వహించారు. దాన్యం విక్రయాల్లో రైతులు నాణ్యత, తేమ శాతం పాటించాలని 17 శాతం కంటే తేమ తక్కువ ఉండేలా రైతులు వరిదాన్యం ఎండ బెట్టాలని రైతులకు సూచించారు అకాల వర్షాలతో సెంటర్లలో వరిదాన్యం తడిసి పోవడం జరిగింది కాబట్టి రైతులు ఎలాంటి అపోహలకు గురి కావద్దని ప్రతి చివరి గింజ వరకు వరిదాన్యం కొనుగోలు చేస్తామని కలెక్టర్ రైతులకు భరోసా ఇచ్చారు.పి వి నగర్ సమీపంలోని బొగ్గులవాగు స్ట్రీమ్ 3 క్రింద గుర్తించిన ఇసుక రీచ్ ను సందర్శించి పేదల ఇండ్ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని స్థానిల తాశిల్దార్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు, మండల ప్రత్యేక అధికారి అవినాష్, తాశిల్దార్ రవికుమార్ ఎంపీడీవో శ్యామ్ సుందర్, పిఆర్ ఏ ఈ లు ,వివో ఏలు కార్యదర్శులు పాల్గొన్నారు.

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి పి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-ములుగు

జిల్లాలో ఈ నెల 24 నుంచి (నేడు) జరగబోయే ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి పి. వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో మొత్తం 8 సెంటర్లలో పరీక్షలు నిర్వహించనున్నట్లు, జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం విద్యార్థులు సుమారు 782, ద్వితీయ సంవత్సర విద్యార్థులు 255 మంది పరీక్షలకు హాజరవుతారన్నారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, రెండవ సంవత్సర విద్యార్థులకు సాయంత్రం 2-30 నుండి 5-30 వరకు పరీక్షలు ఉంటాయని, ప్రతి పరీక్షా కేంద్రానికి నియమించిన చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్ మెంటల్ ఆఫీసర్ లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరా, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్స్ సౌకర్యం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలకు సమీపంలో 144 సెక్షన్ అమలు ఉంటుందని తెలిపారు. పరీక్షల నిర్వహణకు ఒక జిల్లా పరీక్షల కమిటీ, రెండు సెట్టింగ్స్ స్క్వాడ్స్, ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేసి, ప్రతి పరీక్ష కేంద్రంలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసుకునే విధంగా అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి పి. వెంకటేశ్వర్లు ఆ ప్రకటనలో తెలిపారు.

పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్షకు సర్వం సిద్ధం

జిల్లా సమన్వయ కర్త డాక్టర్ కొప్పుల మల్లేశం

నవతెలంగాణ-ములుగు

రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 24న (నేడు) డిప్లమా కోర్సులలో ప్రవేశానికి పాలిసెట్- 2024 ఎంట్రన్స్ పరీక్షను నిర్వహిస్తున్నట్లు పాలిసెట్ - 2024 ములుగు జిల్లా కోఆర్డినేటర్ - స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ములుగు ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పుల మల్లేశం పేర్కొన్నారు. జిల్లాలో రెండు సెంటర్లలో అన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ములుగు నందు ఒక సెంటర్,టీఎస్ మోడల్ స్కూల్, బండారుపల్లి నందు మరో సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ రెండు సెంటర్లలో 675 మంది విద్యార్థులను కేటాయించినట్లు తెలిపారు.ఈసందర్భంగా విద్యార్థులకు పలు సూచలము చేశారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1. 30 నిమిషాల వరకు ఉంటుందని, విద్యార్థులు గంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఈ పరీక్షకు నిర్ణీత సమయం కంటే ఒక నిమిషం ఆలస్యమైనా అనుమతించబడదనీ, అదే విధంగా పరీక్ష పూర్తి అయ్యే వరకు పరీక్ష హాలును విడిచి వెళ్ళరాదనీ, పరీక్షకు హాజరయ్యె విద్యార్థులు ఇటీవల డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్ తో (ఈనెల 24 తేదీతో ఉన్న) మాత్రమే హాజరు కావలసి ఉంటుందన్నారు.

చేపల లారీ బోల్తా.. ఎగబడిన స్థానికులు

నవతెలంగాణ- దంతాలపల్లి



ఫ్రీగా వచ్చినదాన్ని జనాలు వదులుతారా... కొనుక్కొని తిన్న దానికంటే ఫ్రీగా వచ్చిన దాన్ని తినడంలో మనవాళ్లు ముందుంటా రని చెప్పాలి. ఇక్కడ కూడా అదే సీన్ రిపీట్ అయింది. చేపల లోడుతో వెళ్తున్న లారీ బోల్తా పడింది. అయ్యో అనాల్సింది పోయి.. అసలు పట్టించుకోలేదు అక్కడి జనాలు అసలు లారీలో ఉన్న మనుషులకు ఏమైనా అయిందా అని కూడా కనికరం చూపించకుండా చేపల కోసం సంచులు పట్టుకుని వచ్చి ఎత్తుకెళ్లడానికి ప్రయత్నించారు. ఈ ఘటన మండలంలోని పత్తి మిల్లు సమీపంలోని వరంగల్ ఖమ్మం నేషనల్ హైవే పై చేపల లారీ గురువారం ఉదయం అదుపుతప్పి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ క్లీనర్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. లారీ బోల్తా పడిన విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు రంగ ప్రవేశం చేసి వెళ్లగొట్టారు.

మతోన్మాద బీజేపీని ఓడించాలి : సీపీఐ



మహబూబాబాద్ : మతోన్మాద బీజేపీని ప్రజా వ్యతిరేక బీఆర్ఎస్ ఓడించి కమ్యూనిస్టు బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి పిలుపునిచ్చారు. గురువారం సీపీఐ మహబూ బాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశం స్థానిక వీరభవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి కట్లోజు పాండురంగా చారి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ నల్గొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లోఎన్నికల్లో సిపిఐ రాష్ట్ర సమితి ఇటీవల కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించిన నేపథ్యంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను గెలిపించాలని సమావేశం తీర్మానించినట్టు విజయ సారథి పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు,నల్లు సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు కట్లోజు పాండురంగ చారి పెరుగు కుమార్ వెంకన్న పాల్గొన్నారు.



ఆత్మహత్యల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

నవతెలంగాణ-గార్ల

జీవితం జీవించడానికేనని ఆత్మహత్యలకు పాల్పడవద్దని కష్టాలు ఎదురైనప్పుడు సమస్యలను ధైర్యంతో ఎదుర్కొని ముందుకు సాగాలనీ తహసీల్దార్ కుసుమ రవీందర్ అన్నారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో గురువారం ఆత్మహత్యల నివారణ కమిటీ రాష్ట్ర చైర్మన్, సైకాలజిస్ట్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహశీల్దారు రవీందర్ మాట్లాడుతూ ఆత్మహత్య ప్రయత్నం చేసుకునే వ్యక్తుల పట్ల, సమాజం స్వాంతన చేకూర్చి మానసిక ధైర్యాన్ని నింపాలని, తనకి ఎవరూ లేరనే ఆత్మన్యూనత భావనను పూడ్చే ప్రయత్నంతో భరోసా నింపాలన్నారు. కష్టాల్లో ఉన్న వ్యక్తులకు తనకు ఉన్న అన్ని దారులు మూసుకు పోయినప్పుడు ఆత్మహత్య ప్రయత్నం అనే దారి తెరుచుకుంటుందన్నారు. ఇలాంటి ప్రమాదకర క్షణంలో మేమున్నామంటూ భరోసానిస్తే బయటపడతారని అన్నారు. ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ గత పది సంవత్సరాలుగా ఆత్మహత్యల నివారణకు కృషి చేస్తూ ఇప్పటి వరకు 28మందిని కాపాడటం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అభివద్ధి అధికారిణి మంగమ్మ,డిప్యూటీ తహశీల్దారు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



వికలాంగుడికి 'మల్లన్న' చేయూత

పిండి మిల్లు సామగ్రి వితరణ

నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని జగ్నితండా గ్రామంలో భూక్య రవీందర్ అనే యువకుడు పుట్టు అంగ వైకల్యంతో తీవ్ర ఇబ్బందులు పడుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. తన పసితనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ అపన్నహస్తం కోసం ఎదురుచూస్తూ కాలం వెలదీస్తున్నాడు. ఆ యువకుడు రెక్కడితే గాని డొక్కడిని పరిస్థితిలో ఉన్న రవీందర్ తన అంగవైకల్యం కారణంగా ఏ పనికి వెళ్లలేని పరిస్థితి ఎవరిని చేయి చాచి యాసించలేని పరిస్థితుల్లో గడ్డు జీవితాన్ని కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో పలువురు స్నేహితుల ద్వారా తీన్మార్ మల్లన్న ఎంతోమంది పేద విద్యార్థులకు, అంగవైకల్యం గల వారికి చిన్నపిల్లలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి వారి బతుకులను సరిదిద్దాడని తెలుసుకున్న యువకుడు ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఇల్లందులో సభకు హాజరవుతున్న విషయం తెలుసుకొని ఆ సభాస్థలికి వెళ్లి తీన్మార్ మల్లన్నకు తన జీవిత స్థితిగతుల గురించి విన్నవించారు. ఆ యువకుడి పరిస్థితి చూసి చలించిన తీన్మార్ మల్లన్న ఆ సభ ముగిసిన వెంటనే రవీందర్‌కు అడిగిన పిండి మిల్లు సామాగ్రిని తెప్పించి జీవనోపాధిని కల్పించాడు. దీంతో తీర్మార్ మల్లన్నకు కృతజ్ఞతలు తెలిపారు. మల్లన్న దగ్గరికి తీసుకువెళ్లి తన జీవిత స్థితిగతులను తెలియజేయడానికి సహకరించిన క్యూ గ్రూప్ మీడియా సభ్యులు శ్యామ్, రాజేష్, జనార్ధన్‌కు కతజ్ఞతలు తెలిపారు.



మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-మరిపెడ

మండలంలోని ఉల్లేపల్లి గ్రామంలో యువసేన యూత్ ఆధ్వర్యంలో యూత్ అధ్యక్షులు పాల్వాయి సతీష్, కాంచనపల్లి నవీన్ అధ్యక్షతన కాలనీ గ్రామ పెద్దల సమక్షంలో గురువారం మతుడు గుండె మహేష్ కుటుంబానికి రూ.10,600 ఆర్థికసాయం అందజేశారు. గ్రామస్తుల సహాయకులు పాల్వాయి వెంకన్న, కంచనపల్లి రాములు, కంచనపల్లి ఉప్పలయ్య, నవిలె వెంకన్న (నంబర్), నవిలె గోపయ్య, చుక్క ముత్తయ్య రవి, సవిత్ర(రాము), అనపర్తి వెంకన్న, ముత్తయ్య, ఉపేందర్ చుక్కచంద్రయ్య, శ్రీనివాస్, నరేష్, మాల్సూర్, చుక్క శ్రీను, సండ్ర భిక్షం, సండ్ర మల్లయ్య, చుక్క నరసయ్య, పరశురాములు, రాజేష్, చుక్క మునెమ్మ, మధు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మానవాళికి ఆదర్శం గౌతమ బుద్ధుడు

నవతెలంగాణ-మహబూబాబాద్

శాంతి, అహింసను బోధిస్తూ గౌతమ్‌బుద్ధుడు ప్రపంచ మానవాళికి ఆదర్శంగా నిలిచాడని గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గుగులోత్ కిషన్‌నాయక్ అన్నారు.గురువారం మహబూబాబాద్ అంబేద్కర్ సెంటర్లో గౌతమ బుద్ధుని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌నాయక్ మాట్లాడుతూ గౌతమ బుద్ధుడు ప్రజ్ఞాశీలం కరుణా బోధిస్తూ అస్పృశ్యత అంటరానితనానికి ఖండించాడని అన్నారు.ప్రపంచంలో మొట్టమొదటిసారిగా గౌతమబుద్ధుడు స్వేచ్ఛ సమానత్వం కోసం పాటుపడినారని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు కెవిపిఎస్ నాయకులు దొడ్డెల రామ్మూర్తి, నాయకులు గుగ్గిళ్ల బీరయ్య, వాసం ఆనంద్, కొప్పుల రమేష్, బుర్ర శ్రీనివాస్, శ్రీనివాస్, భూక్య శ్రీను, రామకష్ణ, రామకష్ణ పాల్గొన్నారు.

రైతుల పట్ల బీఆర్ఎస్ మొసలి కన్నీరు..!



రైతులకు రుణమాఫీ అమలు చేస్తాం
ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో
మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

నవతెలంగాణ-మరిపెడ

రాష్ట్రంలో 10ఏండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌కు చెందిన కొంతమంది పెద్దలు రాష్ట్రాన్ని అన్ని రకాలుగా దాచుకొని దోచుకుని తిన్నారని, ఇవ్వాలా వారంతా రైతుల పట్ల మొసలి కన్నీరు కాయటం విడ్డూరంగా ఉందని, తల తాకట్టు పెట్టైన రైతు రుణమాఫీని అమలు చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. వరంగల్ ఖమ్మం నల్గొండ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సన్నాహక సమావేశం మరిపెడ పట్టణంలోని రామసహాయం సురేందర్‌రెడ్డి ఫంక్షన్ హాల్ లో గురువారం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచందర్‌నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మహబూబాబాద్, ఖమ్మం కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థులు రామసాయం రఘురాంరెడ్డి, పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అన్నిటిని అమలు చేయడానికి శ్రీకారం చుట్టిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో కొన్ని సంక్షేమ పథకాలు అమలకు ఆటంకం జరిగిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై నిందలు మోపుతూ రైతుల కోసం ధర్నాలు చేస్తుంటే ఆశ్చర్యమేస్తుందన్నారు. రైతులకు ఇచ్చిన రుణమాఫీని కాంగ్రెస్ పార్టీ అమలు చేయడానికి క్యాబినెట్ నిర్ణయం చేసిన తర్వాత బీఆర్ఎస్ నాయకుల్లో గుండెల్లో గుబులు పుడుతుందన్నారు. రైతులకు ఇచ్చిన మాట కోసం రైతు సంక్షేమం కోసం తడిచిన గింజలైన కొనాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించిందని, దాని ముఖ్యమంత్రి ఆమోదించడంతో రైతులకు ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు.

-నాలుగు రోజులు కష్టపడి పని చేయాలి : ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్



వరంగల్లు, ఖమ్మం, నల్లగొండ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో సీపీఐ(ఎం), సీపీఐ బలపర్చిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అధిక మెజార్టీతో గెలిపించేందుకు నాలుగు రోజులు కష్టపడి పని చేయాలని ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రాంచందర్‌నాయక్ అన్నారు. విద్యావంతులు మేధావులను ప్రతి కార్యకర్త కలవాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాథమిక ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

-ప్రజలకు వారధిగా పనిచేస్తా : ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న

వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజవర్గం నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలిచిన తర్వాత ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజల కోసం నిత్యం పని చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి తీర్మాని మల్లన్న హామీ ఇచ్చారు. ప్రజల కోసం పదేండ్లు బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఎనలేని పోరాటం చేశానని, దానికి ప్రజలు సంపూర్ణ మద్దతు ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేష్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్‌రెడ్డి రాష్ట్ర పరిశీలకులు రోహిత్‌రెడ్డి ,మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, కొంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, మాజీ సర్పంచ్ పానుగొత్ రామ్‌లాల్, మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష, మాజీ ఆర్‌టీఐ కమిషన్ గూగులోత్ శంకర్‌నాయక్, జిల్లా మైనార్టీ నాయకులు అప్సర్‌పాష, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ : శాసనమండలి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు సీపీఐ(ఎం) పార్టీ మద్దతు ఇచ్చిన ఆయన గెలుపునకు కృషి చేస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ వెల్లడించారు. స్థానిక పేరుమాండ్ల జగన్నాథం భవన్లో జరిగిన పార్టీ శ్రేణుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఆకుల రాజు, గునగంటి రాజన్న, అల్వాల వీరయ్య, బానోతు సీతారాం, సమ్మెట రాజ మౌళి, దుడ్డేల రామ్మూర్తి, కుర్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీగా గెలిపించాలని కాంగ్రెస్ మహబూబాబాద్ అర్బన్ అధ్యక్షుడు గణపురపు అంజయ్య పిలుపునిచ్చారు. మహబూబాబాద్ పట్టణంలోని జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌లో నిర్వహించిన



ప్రచారంలో అంజయ్య పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలోగ్రంథాలయం రాష్ట్ర చైర్మన్ రియాజ్ మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య, ఎమ్మెల్సీ ఎన్నికల కమిటీ కోఆర్డినేటర్ సిరిపురం వీరన్న, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లయ్య పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మల్లన్నను మెజార్టీతో గెలిపించాలి : బలరాంనాయక్

నిరుద్యోగుల తరపున నిరంతరం పోరాడుతున్న ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న గెలిపించాలని కాంగ్రెస్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ కోరారు. మహబూబాబాద్ నియోజకవర్గ కేంద్రంలో అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య ఆధ్వర్యంలో ఉప ఎన్నికల ప్రచారం సన్నాహక సమావేశం ఏర్పాటు చేయగా ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న సీరియల్ నెంబర్ 2వ నంబర్‌పై మొదటి సంఖ్య 1ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నరెడ్డి భరత్‌చంద్‌రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనవాత్ రాధ, అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్ చందర్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు మేకల వీరన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ్‌రెడ్డి, పీసీసీ సభ్యులు దసనాయక్, మండల అధ్యక్షులు రాంరెడ్డి పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : కేసముద్రంలో ఎస్‌వీవీ జూనియర్ కాలేజ్ స్టాఫ్ సమావేశంలో పాల్గొన్న డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్‌రెడ్డి, టీజేఎస్ మండల అధ్యక్షులు బాణాల నాగరాజు మాట్లాడారు. తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కర్నాకర్ రావు, రమేష్ మోహన్, చాంద్ పాషా రామదాస్ సుధాకర్ వెంకట్ రెడ్డి నజీర్ ఇమామ్, రవి, మధు, కుమారస్వామి, రవీందర్, సుమన్ పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్ : ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి కోరారు. తొర్రూర్‌లోని రామాఉపేందర్ గార్డెన్‌లో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో తీన్మార్ మల్లన్నతో కలిసి ఆమె మాట్లాడారు.ఈ సమా



వేశంలో నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్‌రెడ్డి, కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాదరావు, మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమరాజా శేఖర్, పెదగాని సోమయ్య గౌడ్, హనుమాన్ నరేందర్‌రెడ్డి, జాటోత్ నెహ్రూ నాయక్, హనుమాన్ల తిరుపతిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య పాల్గొన్నారు.

బయ్యారం : మండల కేంద్రంలో ఇండియా కూటమి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకే ప్రథమ ఓటు వేసి గెలిపించగలరని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహబూబాద్ జిల్లా కార్యదర్శి మల్యారి వీరారెడ్డి, సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్‌రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ వెలుపుల శీను, టౌన్ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గార్ల : కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఎన్నికలలో ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, ప్రత్యేక రాష్ట్రంలో నిరుద్యోగులకు ఇంటికోక ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన బీఆర్ఎస్‌లు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఏ మొహం పెట్టుకోని ఓట్లు అడుగుతున్నారని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపునకు విద్యావంతులైన పట్టభద్రులు ఆలోచనతో ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ గురువారం కాంగ్రెస్ పార్టీ, సీపీఐ(ఎం) పార్టీల అధ్వర్యంలో పట్టణ కేంద్రంలో పలువురు పట్టభద్రులను కలిసి విస్తత ప్రచారం నిర్వహిస్తూ ఓట్లను అభ్యర్థించారు.ఈ ప్రచారంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు, పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, జడ్పీటీసి జాటోత్ ఝాన్సీలక్ష్మీ, ఎంపిపి బట్టు నాగరాజు,మాజీ సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు గుండా వెంకటరెడ్డి,శీలం శెట్టి ప్రవీణ్ కుమార్, భూక్య నాగేశ్వరరావు,గంగావత్ రాంసింగ్, జి.శ్రీను,నేతగాని నాగేశ్వరావు,సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, నాయకులు భాగం లోకేశ్వరావు, సింగం వెంకటేశ్వర్లు ,వీరభద్రం, ఎస్.నాగరాజు, రామకష్ణ, టి.నాగేశ్వరరావు, వీరన్న తదితరులు ఉన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలల పెండింగ్ పనులు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్




అమ్మ ఆదర్శ పాఠశాల పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి అని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో గురువారం అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పైన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశాల్లో జిల్లాలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ జిల్లాలో ఎంపికైన అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాట్లు స్కూల్స్ ప్రారంభంనకు ముందు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఎంపిడివోలు, డీఈలు, ఏఈలు ఓనర్‌షిప్‌గా పనులు పూర్తి చేయాలన్నారు. గూగుల్ స్ప్రెడ్ షీట్ తయారు చేసి రోజువారీ పనుల పనితీరుని పరిశీలించాలన్నారు. జిల్లాలో ఎంపికైన అమ్మ ఆదర్శ పాఠశాల 438కి గాను 432 గ్రౌండింగ్ అయ్యాని, మిగతావి రెండు రోజుల్లో గ్రౌండింగ్ అయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలలుగా ఎంపికైన పాఠశాలల రూపు రేఖలు మార్చే విధంగా ప్రధానోపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో జెడ్పి సీఈఓ నర్మదా డీఈఓ రామారావు, సంబంధిత మండలాల ఎంపీడీవోలు డిఇలు, ఏఇలు పాల్గొన్నారు.

పట్టు దక్కేది ఎవరికో..?

ఎమ్మెల్సీ ఉప ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పార్టీలు
సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్
చేజిక్కించుకునేందుకు కాంగ్రెస్ యత్నాలు
బోనీ కొట్టేందుకు బీజేపీ వ్యూహం
ప్రణాళికతో దూసుకు వెళ్తున్న ప్రధాన పార్టీలు

నవతెలంగాణ-తొర్రూరు

వరంగల్- ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో విజయం సాధించేందుకు మూడు ప్రధాన పార్టీలు ప్రత్యేక దష్టి సారించాయి. ఎలాగైనా ఈ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలనే లక్ష్యంతో తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి.ఈ క్రమంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. మొన్నటి వరకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీగా ఉన్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా గెలుపొందారు. దీంతో ఆయన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో ఈ స్థానానికి ఎన్నికల సంఘం ఉప ఎన్నికలు నిర్వహిస్తోంది.



గెలుపు ధీమాతో కాంగ్రెస్...

పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 2018లో జరిగిన ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి కొద్ది ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆయన ఈసారి అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ దక్కించుకొని పోటీలో నిలిచారు. స్వతంత్ర అభ్యర్థిగా అప్పుడు బీఆర్ఎస్ అభ్యర్థి రాజేశ్వర్‌రెడ్డికి గట్టి పోటీ ఇచ్చిన మల్లన్నకు ఈసారి కాంగ్రెస్ పార్టీ బలం తోడైంది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ఆయన గెలుపును పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలోకి వచ్చే జిల్లాల్లో మెజారిటీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ వారే ఉన్నారు. జిల్లా మంత్రులు, ఆ పార్టీ ఎమ్మెల్యేలు మల్లన్న గెలుపు కోసం శ్రమిస్తున్నారు. తద్వారా మల్లన్న గెలుపు సునాయాసం అవుతుందన్న దీమాలో కాంగ్రెస్ పార్టీ వర్గాలు ఉన్నాయి.

సిట్టింగ్ స్థానం కోసం బీఆర్ఎస్...

బీఆర్ఎస్ పార్టీ తమ సిట్టింగ్ స్థానం పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్ని దక్కించుకునేందుకు పావులు కలుపుతోంది. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని, ప్రజలను మోసం చేస్తుందని ఆరోపిస్తూ అవే అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తుంది. నిరుద్యోగులను మోసం చేసిందని, జాబ్‌క్యాలెండర్‌ను ప్రకటించలేదని, నిరుద్యోగ భతి ఇస్తామని మోసం చేసిందని చెబుతూ గ్రాడ్యుయేట్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుంది. తద్వారా బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డిని నిరుద్యోగ పట్టబద్రులంతా గెలిపిస్తారని ఆశలో పార్టీ శ్రేణులు ఉన్నాయి. పక్కా ప్రణాళికతో సిట్టింగ్ స్థానం నిలబెట్టుకోవాలని పార్టీ ప్రయత్నిస్తుంది.

నిరుద్యోగ సమస్యే ప్రధానంగా బీజేపీ ప్రచారం..

ఎమ్మెల్సీ నియోజకవర్గం పరిధిలో బీజేపీ ఎమ్మెల్యేలు ఎవరు విజయం సాధించలేదు. అయినా బీజేపీపై యువతలో కొంత క్రేజీ ఉంది. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ వైపే యువత మొగ్గు చూసినట్లు తెలుస్తుంది. మరోవైపు ప్రస్తుతం జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఓట్లు వేసేది నిరుద్యోగులే కాబట్టి బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల కాలంలో నిరుద్యోగులకు చేసింది ఏమీ లేదని, ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కూడా ఇప్పటి వరకు వాటి అమలులో విఫలమైందని, నిరుద్యోగులను మభ్యపెడుతోందని ప్రచార అస్త్రంగా వాడుతోంది. నిరుద్యోగులంతా మోడీ వైపే ఉన్నారు, కాబట్టి ఈ పట్టభద్రుల ఎన్నికల్లో తమ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి గెలుపు ఖాయం అనే భావనలో బీజేపీ ముందుకు సాగుతోంది.

ప్రచార వేగం పెంచిన పార్టీలు...

ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలో ప్రచారంలో వేగం పెంచాయి. ఆయా పార్టీల అభ్యర్థులు, జిల్లా ఇన్చార్జి మంత్రులతో, పార్టీ నాయకులతో కలిసి సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. మొత్తానికి ప్రచారం జోరుగా సాగుతున్న ఈ ఎన్నికల్లో పట్టభద్రులు ఎవరి వైపు మొగ్గుచూపుతారో తేలాలంటే మరి కొద్ది రోజులు వేచి చూడాల్సిందే.



బ్రాహ్మణపల్లిలో పెద్దమ్మ పండుగ

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఆదివాసీల ఆరాధ్య దైవం పెద్దమ్మ పండుగ గురువారం ప్రారంభమైంది. గిరిజన ఆదివాసీల కుల సంప్రదాయ ప్రకారం పెద్దమ్మ తల్లికి పూజలు, నైవేద్యంతో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కుల పెద్దలు పూనెం యాకయ్య, బత్తుల రామన్నతో పాటు గ్రామస్తులు, పూణేం సూరయ్య, బొల్లి సారయ్య, బత్తుల రమేష్, శ్రీనివాస్, ప్రశాంత్ వీరస్వామి, జంపయ్య సురేష్, పూజారులు తాటి దేవేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



రాకేష్‌రెడ్డిని మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-గూడూరు

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ అన్నారు గురువారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నికల అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి గెలుపు కోరుతూ మండల ముఖ్య నాయకులు, బూత్ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులకు పార్టీ నాయకులకు, బూత్ కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి జాన్సన్, మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, వైస్ ఎంపీపీ ఆరే వీరన్న, మండల నాయకులు నర్సింహ నాయక్, కటార్‌సింగ్ పాల్గొన్నారు.

పూలమ్మ పార్థివ దేహానికి ఎమ్మెల్యే నివాళి

నవతెలంగాణ-కేసముద్రం



మండలంలోని ఉప్పర పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు భైరు రాజు తల్లి భైరు పులమ్మ మృతి చెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్, డీసీసీ అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు కలిసి భైరు రాజును ఓదార్చి పూలమ్మ మృతదేహానికి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట చుక్కల ఉదయ్‌చందర్, నూకల వెంకటేశ్వర్లు, బానోత్ వెంకన్న, సారంగం, పరిపూర్ణాచారి, ఆడప రమేష్ పాల్గొన్నారు.

ఘనంగా గోదావరి నది హారతి కార్యక్రమం



నవతెలంగాణ-మహదేవపూర్

దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి నెల పౌర్ణమి రోజు గోదావరి నదీ హారతి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం మండల పరిధి కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం నుండి మంగళ వాయిద్యాల నడుమ గోదావరి నది వద్దకు వెళ్లి ప్రధాన అర్చకులు త్రిపురారి కృష్ణమూర్తి ఆధ్వ ర్యంలో వేద పండితులు, అర్చక స్వాములు గోదావరి నదీ హారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, సిబ్బంది, సేవాసమితి సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ దేవాలయ వార్షికోత్సవం



నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన కాకతీయుల కాలం నాటి దక్షిణ ముఖ ఆంజనేయస్వామి 52వ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం పౌర్ణమి పర్వదినం సందర్భంగా వార్షికోత్సవ కార్యక్రమాన్ని దుగ్యాల అమత, ఆగమరావు, దుగ్యాల స్వరూప వెంకటనారాయణ దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలతోపాటు హనుమాన్ మాల ధారణ భక్తులకు భిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వేద పండితులు ఆలయ అర్చకులు గోవర్ధన వేణుగోపాలాచార్యులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.



ధాన్యం.. దయనీయం ?

- తడిసి ముద్దైన కొనుగోలు కేంద్రాలు
- కల్లాల్లో నిండుగా ధాన్యం
- లారీల కొరత, రైస్ మిల్లుల అలర్ట్ లేదంటూ సాకులు
- ఇదీ వల్లెంకుంట కొనుగోలు కేంద్రం దుస్థితి

నవతెలంగాణ-మల్హర్‌రావు

వారం రోజులుగా అకాల వర్షాలతో రైతులు అతలాకుతలం అవుతున్నారు. ప్రభుత్వం రైతులకు మద్దతు ధర అందజేయాలనే ఉద్దేశ్యంతో జయశంకర్-భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలంలో పీఏసీఎస్, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 22 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది. అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దయితే, మరి కొన్ని కేంద్రాల్లో ధాన్యం మొలకెత్తిన పరిస్థితి. దీనికి తోడు కొందరు డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు మ్యాచర్ వచ్చిన తూకం వేయడంలేదని, లారీల కొరత ఉందని, రైస్ మిల్లులు అలర్ట్ లేదంటూ కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు రైతులు వాపోతున్నారు. ఇందుకు వల్లెంకుంట డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రమే నిదర్శనం. మరోవైపు రెండు రోజులు ఎండలు, మరో రెండు రోజులు వర్షాలు కురియడంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిముద్దాకాగా, కోతకు వచ్చిన వరి పొలాలు నేలవాలిపోతున్నాయని, దీంతో తమ పరిస్థితి దయనీయంగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి నోట్లోకొచ్చే సమయంలో వర్షం కారణంగా అప్పుల పాలవడం ఖాయమని రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు.

కొనుగోళ్లు కొంతే..

మండలంలో పీఏసీఎస్, డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రాల ద్వారా ఈ రబీ సీజన్‌లో సుమారు 18 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలనే లక్ష్యం ఉండగా ఇప్పటి వరకు 6వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేసినట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. అకాల వర్షాలతో ధాన్యం తడిసి మ్యాచర్ రాకపోవడంతోనే కొనుగోళ్లలో ఆలస్యం జరుగుతున్నట్లు పీఏసీఎస్ సిబ్బంది, డీసీఎంఎస్ నిర్వాహకుల వాదన వినిపిస్తోంది.

వల్లెంకుంటలో రైతుల ఆందోళన....



తమ ధాన్యం మ్యాచర్ వచ్చిన తూకం వేయడంలో కొనుగోలు కేంద్రము నిర్వాహకుడు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తునట్లుగా మండలంలోని వల్లెంకుంట గ్రామ రైతులు గురువారం డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రలో ఆందోళన, నిరసన కార్యక్రమాలు సుమారుగా గంటపాటు చేపట్టారు. తాము ధాన్యం అమ్ముకోవడానికి నాలుగు వరాల క్రితం కొనుగోలు కేంద్రంలో పోస్తే మ్యాచర్ రాలేదంటూ కొన్ని రోజులు, లారీల కొరత ఉందని, రైస్ మిల్లు అలర్ట్ రాలేదని ఇబ్బందులకు గురిచేస్తున్నట్లుగా గ్రామ మాజీ సర్పంచ్ భద్రపు సమ్మయ్య,ఆనంద రావు,మంథని జయలక్ష్మి తోపాటు 50 మంది రైతులు ఆందోళన చేపట్టారు.తాము వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి ధాన్యం పండిస్తే ఒకవైపు అకాల వర్షాలు భయాందోళనకు గురిచేస్తే, మరోవైపు కొనుగోలు కేంద్రం నిర్వాహకుడు నిర్లక్ష్యంగా వ్య హరిస్తున్నట్లుగా రైతులు వాపోతున్నారు.

ధాన్యం పోసి 25 రోజులు అయింది



ధాన్యం అమ్ముకోవడానికి వా ళ్లెంకుంట డిసిఎంఎస్ కొనుగోలు కేంద్రంలో 25 రోజుల క్రితం నేటికి తూకం వేయలేదు. పోసిన మూడు రోజులకే తూకం వేస్తాని వేయకపోగా అకాల వర్షాలతో సేకరణ ఆలస్యంగా జరుగుతోంది.

-మంథని జయలక్ష్మి, రైతు వళ్లెంకుంట

సాకులతో ఆలస్యం చేస్తున్నరు



వళ్లెంకుంట డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించడానికి పోస్తే లారీల కొరత, రైస్ మిల్లుల అలర్ట్ లేదంటూ కొనుగోలు కేంద్రం నిర్వాహకుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడు. ప్రభుత్వం, అధికారులు పట్టించుకోని కొనుగోళ్లలో వేగం పెంచుతూ, తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలి.

- ఆనందరావు, రైతు, వళ్లెంకుంట గ్రామం

అధికారులు పర్యవేక్షణ చేయాలి



తడిసిన, రంగుమారిన,మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయాలి. లేదంటే రైతుల పక్షాన పోరాటం తప్పదు.కొనుగోలు కేంద్రాల్లో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

- భద్రపు సమ్మయ్య, మాజీ సర్పంచ్

నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ ఆక్ట్

భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా




నవతెలంగాణ-భూపాలపల్లి

నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ ఆక్ట్ నమోదు చేస్తామని భూపాల పల్లిజిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం సమీకృత కలెక్టర్ కా ర్యాలయపు సమావేశపు హాలులో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఫెర్టిలైజర్ డీలర్లు, వ్యవసాయశాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. రైతులకు డీలర్లు, ఫెర్టిలైజర్ షాపు యజమానులు నకిలి, కాలం చెల్లిన విత్తనాలు, ఎరువులు, నిషేధిత పురుగు మందులు వి క్రయించొద్దని తెలిపారు. మార్కెట్‌లో నకిలీ విత్తనాలు, పురుగు మందుల విక్రయాలు జరగకుండా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలన్నారు. ప్రతి రోజు తనిఖీలు చేపట్టి నివేదిక అందజేయాలని తెలిపారు. ప్రత్యేక టాస్క్ ఫోర్స్ టీం ఏర్పాటు చేశామని నకిలి విత్తనాల సమాచారం ఉంటే అం దించాలని అన్నారు. వ్యాపారులు కృత్రిమ విత్తనాల కొరత సృష్టించే అవ కాశం ఉందని, అక్రమంగా విత్తనాలు, ఎరువులు నిల్వ చేసి అధిక ధర లకు విక్రయిస్తే లైసెన్సులను రద్దు చేయడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రైతులకు విత్తనాలు అమ్మేటప్పుడు రైతులకు రశీదు తప్పకుండ ఇవ్వాలని అన్నారు. పత్తి విత్తనాలు స్టాక్ షాపులోకి రాగానే ఇన్వాయిస్ బిల్లులను సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులకు పంపించాలని రిజిస్టర్ నిర్వహించాలని అన్నారు. ఓఎల్ఎంఎస్ పోర్టల్ లో విత్తనాల వివరాలు ప్రతి నెల 5వ తేదీన స్టాక్ అమ్మకం వివరాలను నమోదు చేయాలని తెలిపారు. జిల్లాఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూలి గతంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 6 కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు. మన జిల్లా మహారాష్ట్ర, ఛత్తీష్‌ఘడ్ సరిహద్దు జిల్లా కావడంతో కొంత మంది దళారులు ముఠాలుగా ఏర్పడి రైతులకు తక్కువ డబ్బుకు విత్తనాలు ఇస్తామని ఆశ చూపి నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నారని అన్నారు. సరియైన ప్యాకింగ్ లేకుండా రకరకాల పేర్ల తో ఉన్న విత్తనాలు రైతులు కొనొద్దని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, వ్యవసాయ అధికారులు, ఫెర్టి లైజర్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

తూకంలో కోతలు విధిస్తే చర్యలు

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నవతెలంగాణ - ములుగు

రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకంలో కోతలు విధిస్తే కఠిన చర్యలు తప్పవని, కొనుగోలు కేంద్రాలలో గాని ధాన్యం మిల్లులలో యజమానులు రైతులను ఇబ్బందులకు గురి చేస్తే 9347416178 హెల్ప్ లైన్ నెంబర్‌కు సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం అదనపు కలెక్టర్(రెవెన్యూ) సీహెచ్ మహేందర్ జీతో కలిసి వెంకటాపూర్ గ్రామంలోని పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉన్న రైతులతో మాట్లాడి, ధాన్యం కొనుగోలు వివరాలు, కొనుగోలు కేంద్రం నిర్వాహకుల వద్ద రిజిస్టర్లను పరిశీలించారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకం వేసినధాన్యాన్ని వెంటనే నమోదు చేసి, సంబంధిత మిల్లులకు తరలించాలని ఆదేశించారు. రైతుల ధాన్యం మొతం ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై మేనేజర్ బి రాంపతి, డీసీఓ సర్దార్ సింగ్, మండల ప్రత్యేక అధికారి శ్రీపతి, తహసీల్దార్, ఏపీఎం, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ విధనాలు, పథకాలపై ఏఎస్‌ఓల ఆరా...

నవతెలంగాణ-గణపురం



గ్రామీణ స్థాయి అవగాహన కోసం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం నుండి శిక్షణ నిమిత్తం చెల్పూర్ గ్రామానికి విచ్చేసిన ఏఎస్ఓలు పాయల్, మేఘా భారతి, రిషి రాజ్, పూజా సింగ్, శివం కందేల్వాల్, జై ప్రకాష్ గురువారం వ్యవసాయశాఖ అధికారులతో సమావేశం నిర్వ హిం చారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం వ్యవసా యంలో అనుసరిస్తున్న విధానాలు, పథకాలు, సబ్సిడీ ల గు రించి అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది రైతులు ఆర్గానిక్ వ్యవసాయం చేస్తున్నారు ఎంతమంది రైతులకు డ్రిప్ ఇరిగేషన్ కలదు ఎంతమంది రైతులు ఏ ఏ పంటలు వేస్తున్నారు అనే వివరాలను నమోదు చేసుకు న్నారు. రైతు బంధు, బీమా పథకాల గురించి తెలుసుకున్నారు. వ్యవసాయానికి విద్యుత్ ఉచితంగా ఇస్తుండం పట్ల ప్రశంసించారు. రైతు వేదికలు రైతు కల్లాల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ప్రణయ్, పంచాయతీ కార్యదర్శి హరిచంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నాంచారమ్మ ఆలయ అభివృద్ధికి కృషి : మంత్రి సీతక్క



నవతెలంగాణ - ములుగు(వెంకటాపూర్)

ఎరుకల నాంచారమ్మ దీవెనలు ప్రజా ప్రభుత్వానికి ఉండాలని, వచ్చే జాతర వరకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా ఆలయ అభివృద్ధి కృషి చేస్తామని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క అన్నారు. గురువారం వెంకటాపూర్ మండలంలోని రామంజాపూర్ గ్రామంలో ఎరుకల నాంచారమ్మను ఆమె దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ... మన కట్టు బొట్టు మన పూర్వీకులు మనకు ఇచ్చిన ఆచార సంప్రదాయాలను కాపాడుకో వాలని ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కళ్యాణం కమనీయం



జనారణ్యంగా మారిన హేమాచలం
ట్రాఫిక్ సమస్యను పరిష్కరించిన పోలీసులు

నవతెలంగాణ-మంగపేట

రాష్ట్రంలో రెండవ యాదగిరి గుట్టగా ప్రసిద్ధికెక్కిన మండలంలోని మల్లూరు హేమాచల లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు గురువారం ఆది లక్ష్మీ, చెంచులక్ష్మితో లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణాన్ని అమరవాది కృష్ణమాచార్యుల పురోహిత బృందం, ఆలయ అర్చకులు కన్నుల పండుగగా జరిపించారు.గురువారం ఉదయం నుంచే అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మూల విరాట్టుకు ప్రత్యేక పూజలు చేసి వెండి ఆభరణాలతో అలంకరించారు. ఉత్సవమూర్తులను కళ్యాణ మండపానికి తీసుకొచ్చి కళ్యాణ కార్యక్రమాన్ని కొనసాగించారు. తలంబ్రాల వేడుక అనంతరం అక్షితల కోసం కళ్యాణం తిలకించేందుకు వచ్చిన అశేష జన వాహిని ఎగబడడంతో కొద్ది సేపు తోపులాట జరిగింది.



కళ్యాణ వేడుకలను తిలకించేందుకు రాష్ట్రం నలు మూలల నుండే గాక పక్క రాష్ట్రాలైన ఆంధ్ర ప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర నుండి యాత్రికులు లక్షలాదిగా తరలిరావడంతో మల్లూరు అభయారణ్యం జనారన్యంగా మారింది. స్వామి వారి తిరుకల్యాన వేడుకలను తిలకించేందుకు కార్లు, ఆటోలు టూవీలర్లు వంటి వాహనాల్లో యాత్రికులు పెద్ద ఎత్తున తరలి రావడంతో గుట్ట సమీపంలో కొద్దిసేపు ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. గుట్టపైకి వెళ్లడానికి రావడానికి ఒకే మార్గం ఉండడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. సమస్యను గుర్తించిన పోలీసులు ఏఎస్పీ గీతే మహేష్‌బాబు సాహెబ్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు. గుట్టకు అర కిలోమీటర్ దూరం నుంచే పార్కింగ్ ను ఏర్పాటు చేశారు. అయినప్పటికీ ట్రాఫిక్ సమస్య తలెత్తడంతో స్థానిక ఎస్సై గోదవరి రవికుమార్ పోలీసుల సహకారంతో కాలినడకన తిరుగుతూ ట్రాఫిక్ సమస్యను చక్కదిద్దారు.

మొక్కులు చెల్లించుకున్న ప్రముఖులు

లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణోత్సవానికి పలువురు ప్రముఖులు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. మంత్రి దనసరి సీతక్క హాజరై ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు స్వామి,అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ రినోవేషన్ కమిటీ చైర్మన్ నూతనకంటి ముకుందం, ఆలయ ఇన్‌చార్జి కార్యనిర్వహణాధికారి శనిగర మహేష్, అర్చకులు రాఘవాచారి, రాజశేఖర్ శర్మ, వెంకటనారాయణ శర్మ, పవన్ కుమారాచార్యులు, ఈశ్వర్ చంద్ శర్మ ఆలయ సిబ్బంది శేష, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రాకేష్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలి

మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఉద్యోగ, నిరుద్యోగుల సమస్యలపై మీ తరుపున ప్రశ్నించే గొంతుకైన ఖమ్మం, నల్లగొండ, వరంగల్, పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగు రాకేష్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించి పెద్దల సభకు పంపాలని రాష్ట్ర మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావ్ పిలుపునిచ్చారు. గురువారం భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అధ్యక్షతన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. హరీష్‌రావుతో పాటు తెలంగాణ తొలిశాసన సభాపతి ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనచారి, ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగు రాకేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, మాజీ వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, ఎంపీ అభ్యర్థి సుధీర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో మార్పు కావాలని కోరుకున్నారని, ఈ మార్పు మళ్లీ మీతోనే మొదలవ్వాలని అన్నారు. ప్రస్తుతం రైతులు పండించిన పంటలను కొనే నాదుడేలేడని బోనస్ అనేది ఓ పెద్ద బోగస్ గా మారిందని అన్నారు. ప్రభుత్వం ఆరు నెలలు గడవక ముందే ప్రజల్లో వ్యతిరేకతను మూటగట్టుకుందని ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు మహిళలకు ఉచిత బస్సు తప్ప అంతా తుస్సేనని అన్నారు. మహిళలకు రూ.2500 నెలకు, వరికి బోనస్ ఉద్యోగ క్యాలండర్, రైతు బంధు, రుణమాఫి, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి లాంటి అనేక హామీలను ఇచ్చి ఒక్కటి చేసి అన్ని చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని ఆరోపించారు. గతంలో ఎమ్మెల్సీగా గెలిచిన పల్లా రాజేశ్వర్ రెడ్డి ఉద్యోగుల, నిరుద్యోగుల, ప్రభుత్వ ఉద్యోగుల పిర్సెల విషయంలో అనేక సమస్యలపై పనిచేశారని అన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో ఎప్పుడు ఎన్నికలు వచ్చిన గెలిచేది బీఆర్ఎస్ అన్నారు. ఈ నెల 27న జరిగే ఖమ్మం, నల్లగొండ, వరంగల్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డిని గెలిపిస్తే మీ సమస్యలపై నిలదీస్తారని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరాణి సిద్దు మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కటక జనార్ధన్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మెన్ బుర్ర రమేష్, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ కల్లెపు శోభరఘుపతిరావు రెడ్డి, బీఆర్ఎస్ కౌన్సిలర్లు టీబీజీకేఎస్ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కేజీ 100గ్రాముల గంజాయి పట్టివేత



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నమ్మదగిన సమాచారంతో భూపాలపల్లి సిఐ డి నరేష్‌కుమార్ ఆధ్వర్యంలో భూపాలపల్లి పోలీసులు గురువారం గంజాయిని పట్టుకున్నారు. సీఐ డి నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి పోలిస్ స్టేషన్ పరిధిలోని ఫైవ్ ఇంక్లైన్ ఆర్చి వద్ద నమ్మదగిన సమాచారం మేరకు సీఐ డీ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై సుధాకర్, సిబ్బంది వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో కమ లాపురం మండలం శనిగరం గ్రామానికి చెందిన నిగ్గుల రాజు ద్విచక్రవాహనంపై వస్తూ పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా అతనిని పట్టుకొని విచారించారు. అతడి నుంచి 1కేజీ100 గ్రాముల ఎండు గంజాయి లభించగా స్వాధీనం చేసుకున్నారు. విచారణలో భాగంగా నడికుడ గ్రామం కుమ్మరి నాగరాజు అలియాస్ రాజు వద్ద గంజాయి కొనుగోలు చేసినట్టు చెప్పగా ఇరువురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ కేసులో పూర్తి విచారణ చేస్తున్నామని సీఐ డీ నరేష్‌కుమార్ వివరించారు.



సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకం

జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి

నవతెలంగాణ - ములుగు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకంగా ఉంటుందని జిల్లా అదనపు కలెక్టర్ సీహెచ్ మహేందర్ జి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరంగల్-ఖమ్మం-నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల నేపథ్యంలో ఆర్‌డిఓ సత్యపాల్‌రెడ్డితో కలిసి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్‌కు ఒక రోజు ముందే క్షేత్రస్థాయిలో పోలింగ్ కేంద్రాల్లో వసతులను చూసుకోవాలన్నారు. ములుగు జిల్లా కలెక్టరేట్ ఆవరణలో పోలింగ్ మెటీరియల్ పంపిణీ, రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 26వ తేదీన మెటీరియల్ ఇస్తామని, అదే రోజు పోలింగ్ కేంద్రాలకు చేరుకుని మరుసటి రోజు పోలింగ్ ప్రక్రియకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్న, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది కలెక్టరేట్‌లో ఎర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్‌లో ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు 24 తేది చివరి అన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్‌అధికారి సివిల్ సప్లై మేనేజర్ బి రాంపతి, కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్, తహసీల్దార్ విజయభాస్కర్, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

'యూనిఫార్మ్ సకాలంలో అందించాలి'

నవతెలంగాణ-మంగపేట

పాఠశాల విద్యార్థుల యూనిఫారాలను కుట్టే బాధ్యత తీసుకున్న మహిళా సంఘాలు సకాలంలో యూనిఫారాలను విద్యార్థులకు అందించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ అన్నారు. గురువారం మండలానికి వచ్చిన ఆమె మండల ప్రత్యేక అధికారి తులా రవి, ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, ఐకెపి ఏపీఎం అప్పారావుతో కలిసి జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ సాయికృష్ణ మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి విద్యార్థులకు యూనిఫారాలు చేరే విధంగా కుట్టి సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఆమె వెంట ఇన్‌చార్జి ఎంఈఓ రాజేష్ కుమార్, సీసీ తార, జ్యోతి మండల సమైఖ్య అధ్యక్షురాలు కృష్ణవేణి, మాస్టర్ ట్రైలర్ నలిని తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా రాంపూర్ బొడ్రాయి ప్రథమ వార్షిక పూజోత్సవం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రా గ్రామంలో రాంపూర్ బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమాన్ని గురువారం ప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితులు డింగిరి రంగాచార్యులు ఆధ్వర్యంలో హెూమ కార్యక్రమాలను వేద పండితులు నిర్వహించగా గ్రామ ఆడపడుచులు బిందెలతో నీటిని ఇంటి నుండి తీసుకొని పోయి బొడ్రాయికి జలాభిషేకం చేశారు. నిర్వహణ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ప్రజలు తమ ఇంటి ఆడపడుచులకు కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను ఈ సందర్భంగా కానుకగా అందించారు. హాజరైన ప్రజానీకానికి నిర్వహణ కమిటీ కతజ్ఞతలు తెలిపారు.

ఆత్మహత్యాయత్నం చేసిన వ్యక్తి మృతి

నవతెలంగాణ-మహాదేవపూర్

మతిస్థిమితం లేక వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన మహాదేవపూర్ మండలం బెగ్లూరు గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై పవన్‌కుమార్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని బెగ్లూరు గ్రామానికి చెందిన బుర్ర రాజబాబు(32) ఈనెల 20న మతిస్థిమితం లేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వ్యవసాయ పనుల ను పూర్తి చేసుకుని ఇంటికి చేరుకున్న కుటుంబ సభ్యులు గమనించి మహాదేవపూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించి మృతిచెందాడు. తండ్రి బుర్ర స్వామి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

ఘనంగా బుద్ధ జయంతి వేడుకలు

నవతెలంగాణ-మల్హర్‌రావు



ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కాటారం మండల కేంద్రంలో గురువారం ఘనంగా బుద్ధ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు పీక కిరణ్, అక్కల బాపు యాదవ్ మాట్లాడారు దేశంలో బౌద్ధంను ముందుకు తీసుకుపోయినది సామ్రాట్ అశోకుడు అయితే ఆధునిక భారతంలో డాక్టర్ అంబేద్కర్ అని, ఆయన ఒక్క మాటతో 1956 విజయదశమి రోజున 5 లక్షల మందితో, మరునాడు మరో మూడు లక్షల మంది బౌద్ధంలోకి మారినట్టు చెప్పారు. రాజ్యాంగం లోని స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతత్వంను అంబేద్కర్ బౌద్ధం నుండే సేకరించినట్లు గుర్తు చేశారు. బౌద్ధం శాంతిని, అహింస ను బోధిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రజాసంఘాల నాయకులు దయ్యం పోచయ్య, ఉమేష్ రాజయ్య పాల్గొన్నారు.

ముమ్మరంగా పట్టభద్రుల ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-మంగపేట





ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి గెలుపు కోసం ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని పలు గ్రామాల్లో విస్తృత ప్రచారం చేపట్టారు. మండలంలోని అఖినపల్లి మల్లారం, కత్తిగూడెం, గ్రామలలో కుడుముల లక్ష్మి నారాయణ పార్టీ కార్యకర్తలు ముఖ్య నాయకులతో కలిసి పట్టభద్రుల ఇంటికి వెళ్లి బీఆర్ ఎస్ పట్టభద్రుల అభ్యర్థిగా బరిలో నిలిచిన ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యావంతుడు, బిట్స్ ఫిలానీలో గోల్డ్ మెడల్ సాధించి, అమెరికాలో ఫేస్ బుక్, సిటీ బ్యాంక్ లాంటి పెద్ద పెద్ద కంపెనీల్లో పనిచేసి, పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవాలని వచ్చి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాడన్నారు. యువ నాయకుడు రాకేష్ రెడ్డి నిస్వార్థ పరుడని, ఆయనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించ చడం విద్యావంతుల బాధ్యత అని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిలకమర్రి రాజేందర్, కర్రీ శ్యాంబాబు, మండల ఆర్గనైజేషన్ సెక్రెటరీ చల్లగురుగుల తిరుపతి, కత్తిగూడెం గ్రామ కమిటీ అధ్యక్షులు రొడ్డ సుదర్శన్ ,మండల నాయకులు రాజమల్ల సుకుమార్,మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, గందం కిషోర్ ,దొడ్డ సాంబశివారావు, దొడ్డ ప్రశాంత్, ముళ్ళపూడి వెంకటేశ్వరావు, చిట్టిపల్లి రాము, కొంబొట్లని వాసు,ధర్మారాజు,తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

కాటారం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చిరంజీవి

నవతెలంగాణ-మల్హర్‌రావు

అకాల వర్షాలతో పంటలు దేబ్బతిని నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కాటారం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంథని చిరంజీవి గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఇటీవల కురుస్తున్న అకాల వర్షాల దాటికి కల్లాల్లో వడ్లు తడిచిపోయాయని వెంటనే వాటిని ప్రభుత్వం కొను గోలు చేయాలని కోరారు. ఎద్దేడిసిన ఎవుసం, రైతేడ్చిన రాజ్యం బాగుపడినట్లు చరిత్ర లో లేదని అన్నారు. అందుకే తడిసిన ప్రతీ గింజను కొనుగోలు చేసి ఆదుకో వాలన్నారు. కాటారం మండలం లోని ఆయా గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని కొనాలని, లేనిపక్షం లో ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు చేపడు తామని హెచ్చరించారు.

తడిసిన ధాన్యంను తరుగు లేకుండా కొనాలి

బీజేపీ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణ రెడ్డి

నవతెలంగాణ-మహాదేవపూర్

తడిచిన వడ్లను తరుగు లేకుండా కొనాలని బీజేపీ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం కలిసి కాటారం మండలంలోని ధన్వాడ గ్రామం, శంకరంపల్లి, దేవరాంపల్లి గ్రామాలలో ఉన్న వడ్ల కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామన్న కాంగ్రెస్ మాట విస్మరించిందన్నారు. ప్రశ్నించే వారిని మంత్రి శ్రీధర్‌బాబు బెదిరింపులకు పాల్పడడం సరికాదన్నారు. భూపెల్లి రాజు అనే వ్యక్తిని పావులా వాడుకొని, అతని మీదనే కేసు పెట్టించాడని ఆరోపిం చారు. సొంత మండలం కాటారంలో ఒక్క 100 పడకల ఆసుపత్రి లేదని, ఇక్కడ ఆస్పత్రి కట్టించి అన్ని సేవలు అందుబాటులోకి తేవాలన్నారు. ధన్వాడలో గుడిసె వాసులకు ఇండ్లు కట్టించివ్వాలన్నారు. బీజేపీ నాయ కులు దుర్గం తిరుపతి, దోలి అర్జయ్య, మంత్రి సునీల్, గోగుల రాజేష్, నరేష్, కొండా రాము, తిరుపతి రెడ్డి, మహేందర్ రెడ్డి, సమ్మయ్య నాయకులు ఉన్నారు.

ధాన్యం మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ములుగు నియోజకవర్గ కో ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్ గౌడ్

నవతెలంగాణ - ములుగు



రైతుల ధాన్యం మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, తడిసిన ధాన్యాన్ని కూడా కోతలు లేకుండా కొంటుందని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ములుగు నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్ గౌడ్ అన్నారు. గురువారం ములుగు మండల కేంద్రంలో మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో రాజేందర్ గౌడ్ మాట్లాడారు. రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. కొందరు మిల్లర్లు ప్రభుత్వంకు చెల్లించాల్సిన బకా యిలు సకాలంలో చెల్లించకపోతే మిల్లులను సీజ్ చేసిందని అన్నారు. కొందరు మిల్లర్లు వేరే మిల్లుల పేర్లతో రైతుల వద్ద ప్రభుత్వ ప్రమేయం లేకుండా ధాన్యం కొనుగోలు చేసి, ప్రభుత్వం సీజ్ చేసిన మిల్లు పేరును విని యోగిస్తూ ధాన్యం డబ్బులు ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ధాన్యం డబ్బులు చెల్లించకుంటే చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఓబీసీ సెల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జీ మరియు బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె జైపాల్ రెడ్డి, మత్స్యశాఖ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, జిల్లా అధికార ప్రతినిధి కొండం రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ మావూరపు తిరుపతి రెడ్డి, సహకార సంఘ ఉపాధ్యక్షులు మర్రి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి యాసం రవి, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి గుంటోజు శంకరయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు పొడాల ఓంప్రకాష్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వాకిటి రామకష్ణ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకోవాలి

పురుషులు 447, మహిళలు 247

మొత్తం 694

తాడ్వాయి తహసీల్దార్ తోట రవీందర్

నవతెలంగాణ -తాడ్వాయి



ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలను పట్టాభద్రులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని స్థానిక తహ సీల్దార్ తోట రవీందర్ అన్నారు. గురువారం ఆయన నవ తెలంగాణతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 447 పురు షులు, 247 మహిళలు మొత్తం 694 పట్టా భద్రుల ఓట్లు ఉన్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ పోలింగ్‌కు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. పోలింగ్ కేంద్రం మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ఉంటుందని తెలిపారు. ఇప్పటికే మండలంలోని ఆయా ప్రాంతాల్లో ఉన్న అంగన్వాడీ టీచర్లు (బీఎల్ఓలు) ఓటర్ స్లిప్పులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలిస్ బందోబస్తు నియమించినట్లు తెలిపారు.



ఇబ్బందులకు గురి చేస్తున్న అటవీ శాఖ అధికారులు

నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవ పూర్ మండలంలో నిరుపేదలైన వర్కింగ్ సీనియర్ జర్నలిస్టులను గుర్తించి ప్రభుత్వ భూమి కేటా యించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో అర్హులైన వర్కింగ్ జర్న లిస్టులకు ప్రభుత్వ భూమిని కేటాయించారు. కానీ అటవీ శాఖ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తు న్నారని బాధిత జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేశారు మహాదేవపూర్ మండల కేంద్రంలోని 473 సర్వే నెంబర్ లోని ప్రభుత్వ భూమిని కలెక్టర్ ఆదేశాలతో తాసిల్దార్ 16 మంది జర్నలిస్టులకు పట్టాలు జారీ చేశారు. మోకా సర్వే చేసి హద్దులు చూపించారు. దీంతో జర్నలిస్ట్ కాలనీ అని స్థలంలో బోర్డు పెట్టడంతో అటవీశాఖ అధికారులు భూమి ఫారెస్ట్ కు సంబంధిం చిందని జర్నలిస్టులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇదే విషయం బుధవారం రాత్రి జర్నలిస్టులకు కేటాయించిన స్థలంలోని జర్నలిస్ట్ కాలనీ బోర్డును జర్నలిస్టులకు సమాచారం ఇవ్వకుండా తొలగించి రేంజ్ కార్యాలయానికి తరలించారు. మహదేవపూర్ ప్రెస్ క్లబ్ సభ్యులు గురువారం డిప్యూటీ తహసిల్దార్ కృష్ణను కలిసి సమస్యను విన్నవించారు. అనంతరం వారు మాట్లాడారు. అటవీ శాఖ అధికారుల సమన్వయంతో సమస్యను పరిష్కరించి నిరుపేద జర్నలిస్టుల ఇండ్ల నిర్మాణ పనులు నిర్వహించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ కనికరించి బాధిత జర్నలిస్టులను ఇబ్బందులకు గురి చేసే అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాధిత జర్నలిస్టులు శివకుమార్, సయ్యద్ జమీల్, ఎస్ కే నజీర్, (మిన్ను భాయ్) అబ్దుల్ మజీద్, సాకేత్, మిర్జా ముబీన్ అహ్మద్ బేగ్, మనోజ్, రమేష్, రాజబాబు, సుభాష్ చంద్ర బోస్, తోపాటు జర్నలిస్టులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
శుక్రవారం | మే 24, 2024 | www.navatelangana.com

మండలి బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

నవతెలంగాణ-నెక్కొండ



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మండలిలో ప్రశ్నించే గొంతుక బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని పట్టభద్రులంతా కలిసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ రవీందర్‌రావు అన్నారు. నెక్కొండ పట్టణంలో పట్టభద్రులు పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపు కై నెక్కొండ పట్టణ ఎన్నికల ఇంచార్జ్ , సొసైటీ చైర్మన్ మారం రాము, మండలపార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య అధ్యక్షతన క్లస్టర్ ఇంచార్జ్, బూత్ ఇంచార్జ్‌తో నిర్వహించిన సమావేశంలో డాక్టర్ రవీందర్ రావు హాజరై మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం పేరుతో ఎన్నికల హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టబద్రులు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మరెడ్డి రవింధర్ రెడ్డి, కొమ్ము రమేష్ యాదవ్, తాటిపల్లి శివకుమార్, వాగ్య నాయక్, పట్టణ అధ్యక్షుడు కొణిజేటి బిక్షపతి, యూత్ అధ్యక్షులు బొడ్డుపల్లి రాజు, ప్రభాకర్, జుట్టుకొండ వేణు, జంపాల కేదారి, పోరాండ్ల శ్రీను, బొల్లెబోయిన వీరస్వామి, ఈదునూరి యాకయ్య, పాడిశెట్టి సత్యం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపిద్దాం









నవతెలంగాణ-వరంగల్

ప్రజల సమస్యలు తెలిసినవాడు ప్రశ్నించే గొంతుక జర్నలిస్టు తీన్మార్ మల్లన్న వరంగల్ ఖమ్మం నల్గొం డ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపిద్దామని మాజీ మేయర్ వరంగల్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుండా ప్రకాష్ రావు అన్నారు. గురువా రం వరంగల్ నగరంలోని వినాయక గ్రాండ్ హోటల్ లో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాష్ రావు మాట్లాడుతూ గత ఎమ్మె ల్సీ ఎన్నికల్లో కొద్దితేడాతో ఓటమి చెందిన తీన్మార్ మల్లన్న ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ వామపక్షాలకు తరఫున పోటీలో ఉన్నారని ఆయనను పట్టభద్రు లంతా భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎమ్మె ల్యే మంత్రి కొండా సురేఖ మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ఆదేశానుసారం తాము మీడి యా సమావేశం నిర్వహించినట్లు చెప్పారు. గత ప్రభుత్వం ఉద్యోగస్తులకు సరిగా జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉండగా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయి న తర్వాత ప్రతినెల 5లోపు ఉద్యోగులకు జీతాలు అందిస్తున్నట్లు ప్రకాష్‌రావు వివరించారు. ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలుపరు స్తుందని ప్రజా సంక్షేమ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమే అని అలాంటి ప్రభుత్వాన్ని అందరూ ఆశీర్వదించాలని కోరారు. అదేవిధంగా తీన్మార్ మల్ల న్న కు పట్టణ ఆర్యవైశ్య సంఘం తో పాటు ఆవోప సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోనూపూనూరి వీరన్న, రాజనాల శ్రీహరి, మల్యాల వీర మల్లయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

పర్వతగిరి : వరంగల్, ఖమ్మం, నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి, ప్రశ్నించే గొంతుక మన తీన్మార్ మల్లన్న గెలుపు కోసం నియోజకవర్గంలోని ఏనుగల్లు, నల్లబెల్లి గ్రామాల్లో గురువారం పట్టభద్రుల ఇంటింటికి వెళ్లి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాసాని యాకుబ్, వర్ధన్నపేట తీన్మార్‌మల్లన్న టీం సభ్యులు గుండెబోయిన స్వామి, గంగారం శివ, ప్రవీణ్ కుమార్, జాషువా, రాంప్రసాద్, స్థానిక నాయకులు ముఖ్య శ్రీనివాస్ భూక్య, వెంకన్న బానోతు, వెంకటేశ్వర్లు, సోమ, బాలాజీ, మాసాని శ్రీనివాస్, అశోక్, తాటికాయల దిలీప్, జిల్లా నాయకులు బీర్రు రాజు, జక్కి గోపాల్, శ్రీపాది శ్రీను, సంపత్ రెడ్డి, గిరిగాని యాదగిరి, మండల నాయకులు బిర్రు భాస్కర్, సోమల కుమార్, బిర్రు యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : చదువుకున్న విద్య వంతులందరూ, నిరుద్యోగులు, ఉద్యోగులు ప్రతి ఒక్కరూ తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసిఅత్యధిక మెజార్టీతో గెలిపించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి కోరారు. గురువారం మండల కేంద్రంలో పాపయ్య పేట గ్రామంలో ఇంటింటా విస్తత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంచ ప్రభాకర్, సొసైటీ డైరెక్టర్ మంచిక రాంబాబు, మండల యూత్ కార్యదర్శి అన్నేబోయిన సునీల్, లింగమూర్తి, బాలాజీ, వీరస్వామి, కన్నం సందీప్ తదితరులు పాల్గొన్నారు.

దామెర : కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అధిక మెజార్టీతో గెలిపించుకోవాలనిదామెర మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మన్యం ప్రకాష్ రెడ్డి అన్నారు. ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో దామెర మండలం నుండి 1331 మంది ఓటర్లు ఉన్నారని నిరుద్యోగ సమస్యలు తెలిసిన అభ్యర్థి ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నకు అధిక సంఖ్యలో ఓట్లు వేసి అధిక మెజారిటీతో గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

ఎన్జీవోస్ కాలనీ : ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టభద్రుల అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నకు ఏఐఎస్ఎఫ్ రాష్ట్రసమితి సంపూర్ణ మద్దతు తెలియజేస్తోందని అని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్‌లు పిలుపునిచ్చారు. హన్మకొండ జిల్లా సమితి జిల్లా కార్యదర్శి బాషబోయిన సంతోష్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను గెలిపిం చడం వల్ల విద్యావంతులు, నిరుద్యోగులు ప్రజల పక్షాన తెలంగాణలో సబ్బండవర్గాల ప్రక్షాన ప్రశ్నించడానికి మండలికి పంపించినట్లు అవుతుందన్నారు.

ఈ సమావేశంలో రాష్ట్ర సహాయకార్యదర్శి ఇటిక్యాల రామకృష్ణ, యూనివర్సిటీల బాధ్యులు రెహమాన్, హన్మకొండ, వరంగల్ జిల్లాల కార్యదర్శులు భాషబోయిన సంతోష్, శరత్, నాయకులు, కసరబోయిన రవితేజ, వేల్పుల చరణ్ , సీపతి వినయ్, వెంకట్ , నర్సింహా, సన్నీ, అంబరీష్ పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : విద్యార్థుల సమస్యలపై ప్రశ్నించే గొంతుక వరంగల్ నల్గొండ ఖమ్మం పట్టపద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మున్నూరు కాపు సంఘం మద్దతు ప్రకటించడం జరిగింది. గురువారం రోజున ప్రెస్ క్లబ్ లో తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్,మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన తీన్మార్ మల్లన్న భారీ మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది. ప్రశ్నించేవాడు ఎన్నో సమస్యల గురించి పోరాడిన వ్యక్తి, పేదవారికి సహాయం చేసే మహోన్నతమైన వ్యక్తి తీన్మార్ మల్లన్న, మున్నూరు కాపు సంఘం నాయకులు స్థానిక సంస్థల ఎన్నికలలో ఎమ్మెల్సీగా, జడ్పిటిసిగా, ఎంపీటీసీగా, కార్పొరేటర్ల కౌన్సిలర్,సర్పంచ్ గా వార్డు మెంబర్ గా మహిళలు యువకులు రాజకీయాల్లోకి రావాలని కోరడం జరిగింది.

వరంగల్ ఉమ్మడి జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కటకం పెంటయ్య మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా మున్నూరు కాపు సంఘానికి చెందిన తీన్మార్ మల్లన్న మొదటి నుంచి గొంతుక చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలని మొదటి ప్రాధాన్యతన ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం స్టేట్ జనరల్ సెక్రెటరీ బండి కుమారస్వామి,ప్రచార కార్యదర్శి కనుకుంట్ల రవికుమార్,కొల జనార్ధన్,కోశాధికారి బండి మొగిలయ్య,డాక్టర్ అప్పల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హన్మకొండ పద్మాక్షి దేవాలయం రోడ్డులోని హనుమద్గిరి శ్రీ సీతారామ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ఈనెల 24 నుండి వచ్చేనెల 1 వరకు స్వామి వారికి బ్రహ్మో త్సవాలు నిర్వహించనున్నట్లు దేవాలయం అధ్యక్షులు గందె క్రిష్ణ, ప్రధాన కార్యదర్శి కానుకుంట్ల రవికుమార్ లు తెలిపారు. గురువారం హనుమకొండ బాలసముద్రం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 27న పదవ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారికి అష్టోత్తర శత పట్టాభిషేకం లోక కళ్యాణార్థం నిర్వహించనున్నామన్నారు. 28న స్వామివారికి సహస్రనామార్చన, 29న సుందరకాండ సహిత సుదర్శన మహాయాగం, 31న సామూహికంగా హనుమాన్ చాలీసా పారాయణం, వచ్చే నెల 1న హనుమాన్ జన్మ ఉత్సవం సందర్భంగా శ్రీ ఆంజనేయం ముందు వరప్రతి సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలలో భక్తుల పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి కపకు పాత్రులు కావాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆరుట్ల రామాచార్యులు, సభ్యులు రాజు, మహేందర్, నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

మేధావి, బ్లాక్‌మెయిలర్‌కి మధ్య పోటి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ వరంగల్ ,ఖమ్మం, నల్గొండ, ఒక మేధావికి బ్లాక్ మెయిల్ కి మధ్య పోటీ ఒక బిట్స్ బిలాన్ని ఒక పల్లిబఠానికి మధ్య పోటీ అన్నారు. గురువారం నక్కలగుట్ట లోని మారుతీ టవర్స్ జిల్లా అపార్ట్మెంట్ అధ్యక్షులు రెంటాల కేశవరెడ్డి అధ్యక్షతన జరిగిన పట్టభద్రుల ఓటర్స్ సమావేశం లో ముఖ్యఅతిధులు గా మాజీ ఎమ్మెల్సీ నారదాస్ లక్ష్మణ్ రావు మాజీ చీఫ్ విప్ దాస్యం వినయభాస్కర్, మాట్లాడుతూ అపార్ట్మెంట్ లో ఎక్కువ సంఖ్యలో పట్టభద్రుల ఉంటారని మీరు అలోచించి బి ఆర్ ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి మెదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలిసింది గా కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి నడుముల విజయ్ కుమార్, జిల్లా అపార్ట్మెంట్ సలహాదారులు గుర్రాల ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కృపాకర్‌రావు, శ్రీనివాసరెడ్డి, జాయింట్ సెక్రటరీ కొమురవెల్లి శ్రీనివాస్, రాజస్వామి, దామోదర్ రెడ్డి, బిఆర్ఎస్వీ నాయకులు వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.



రాంపూర్‌లో వ్యక్తి అదృశ్యం

నవతెలంగాణ-ధర్మసాగర్



మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన మునిగాల శ్రీను (40) అనే వ్యక్తి ఈనెల 17న సాయంత్రం 6 గంటలకు ఇంటి నుండి అదృశ్యమయ్యాడని సీ ఐ మహేందర్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ మునిగాల శ్రీను అదృశ్యమైన ఛామన ఛాయ, కోలముఖం కలిగి తెల్లచొక్కా, నీలిరంగు ప్యాంట్ ధరించి ఉంటాడని వివరాలు తెలిసిన వారు 8712685127, 8712584511, 87126 85010 నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు.

ఆంజనేయ స్వామికి చందనంతో పూజలు

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట : శాయంపేట గ్రామంలోని మచ్చర్లయ్య గుట్టపై వెలసిన ఆంజనేయస్వామికి హనుమాన్ భక్తులు గురువారం ఉదయం చందనం వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు గిద్దెమారి సురేష్, బత్తుల శ్రీధర్, అక్కినపల్లి యాకయ్య, అబ్బు భాస్కర్ రెడ్డి, ఉప్పుల రాజు, కూరాకుల మొగిలి,సాయి,అఖిల్, మహేందర్, చంద్రమౌళి, అరుణ్ పాల్గొన్నారు.

లాదెళ్లలో శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణం

దామెర : మండలం లాదెళ్లలో శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవంలో జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పెసర్ విజయచందర్‌రెడ్డి-సుధేష్ణ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పిట్టల రమేష్ దంపతులు,రామంచినిరంజన్‌రాధిక,రాజానందం హేమ, రమేష్‌లు పాల్గొన్నారు.